


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 310 | శనివారం 21 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 310 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 SATURDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

### ఇక్కడికి రావాలని ఇప్పటిదాకా...


## ఎవరూ ఆలోచించలేదు: పవన్ కల్యాణ్



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ మన్యం పార్వతీపురం జిల్లాలో పర్యటించారు. మక్కువ మండలంలోని గిరిజన గ్రామం బాగుజోలలో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ గిరిజన గ్రామంలోని పరిస్థితులు చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాగుజోల గ్రామం నుంచి సిరివర వరకు రూ.9.50 కోట్లతో 9 కిలోమీటర్ల మేర తారు రోడ్డుగా మార్చుతున్నామని తెలిపారు. గతంలో తాను పోరాట యాత్రలో భాగంగా పాడేరు, అరకు వంటి గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు ప్రధానంగా మూడు సమస్యలను గుర్తించానని... అవి రోడ్లు, తాగునీరు, యువతకు ఉపాధి అని వివరించారు. ఇక్కడికి రావాలని, ఇక్కడ రోడ్లు వేయాలని ఇప్పటిదాకా ఎవరూ ఆలోచించలేదని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం 2020-22 మధ్య వెనుకబడిన జిల్లాల కోసం రూ.670 కోట్లు ఇచ్చింది. ఆ నిధులు వస్తే, గత ప్రభుత్వం హయాంలో లెక్కా పత్రం లేకుండా చేశారు. తనకు అన్యాయం జరిగిందని చెప్పిన బిడ్డ మీ దగ్గర ఓట్లు వేయించుకున్నారు కానీ... గత ఐదేళ్ల పాలనలో మీకు రోడ్డు వేయలేకపోయారు. రుషికొండ ప్యాలెస్ కు రూ.500 కోట్లు ఖర్చు చేశారు కానీ... గిరిజన ప్రాంతం బాగుజోలలో ఒక రోడ్డు వేయలేకపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఒకటే అడిగాను... 70 ఏళ్లుగా ఇక్కడ రోడ్లు లేవు, బాలింతలను డోలీల్లో మోసుకెళ్లే పరిస్థితి ఉందని ఆయనకు వివరించాను.చంద్రబాబు గారి ఆధ్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం తరఫున మీ అందరికీ మాటిస్తున్నాను... మీకోసం ఎండనకా, వాననకా అహర్నిశలు కష్టపడడానికి మేం సిద్ధంగా ఉన్నాం” అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# తనిఖీలు చేస్తా!: సీఎం చంద్రబాబు

- పెనమలూరు నియోజకవర్గం గంగూరులో చంద్రబాబు పర్యటన
- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన... రైతులతో ముఖాముఖి
- అనంతరం మీడియా సమావేశం
- బియ్యం అక్రమ రవాణాదారులకు స్ట్రిక్ట్ వార్నింగ్



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నేడు కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తర్వాత, రైతులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్తులో ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడించారు. “గోనె సంచులు ఎక్కడ నుంచి వెళ్లాయో అనే దానిపై కచ్చితంగా ఉంటాం. బియ్యం అక్రమ రవాణాను అరికడతాం. బియ్యం స్మగ్లింగ్, రీసైక్లింగ్ విషయంలో కఠినంగా ఉంటాం” అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. రైతులు ఏ మిల్లులో ధాన్యం అమ్ముకోవాలనుకుంటే ఆ రైస్ మిల్లులో అమ్ముకోవచ్చని, రైతు అనుకూలతను బట్టి తనే ఎంచుకునే సదుపాయం కల్పిస్తామని చెప్పారు. దళారీ వ్యవస్థపై కచ్చితమైన చర్యలుంటాయని, దళారీ వ్యవస్థ ఉండేందుకు వీల్లేదని స్పష్టం చేశారు.

**సైలోస్ సిస్టంతో అధిక లాభం**

త్వరలో సైలోస్ సిస్టమ్ కూడా రైతులకు అందుబాటులోకి తీసుకుని రావాలని చూస్తున్నాము. సైలోస్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే రైతులు కావాల్సిన సమయంలో పంటను అమ్ముకునే అవకాశం ఉంటుంది. దీంతో నిల్వ పెట్టిన ధాన్యానికి ఎక్కువ రేటు వస్తుంది. ఎంటీయూ 1262 గత ఏడాది కృష్ణా జిల్లాలో 3,582 మెట్రిక్ టన్నులు దిగుబడి ఇస్తే.. ఈ ఏడాది 32,859 మెట్రిక్ టన్నులు దిగుబడిని ఇచ్చింది. ఇతర జిల్లాల్లోనూ ఈ పంట దిగుబడి ఎక్కువగా ఉంది... అని చంద్రబాబు వివరించారు.

**ఖర్చు తగ్గించాలి, ఆదాయం పెంచాలి అనేదే మా లక్ష్యం: గంగూరులో సీఎం చంద్రబాబు**

ఏపీ సీఎం చంద్రబాబు నేడు పలువురు మంత్రులతో కలిసి ఉమ్మడి కృష్ణా జిల్లాలో పర్యటించారు. గంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. రైతుల ఖర్చు తగ్గించాలి, ఆదాయం పెంచాలి అనేదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏ సీజన్ లో, ఎలాంటి పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో రైతులకు వివరిస్తామని అన్నారు. ముఖ్యంగా, పంట చేతికొచ్చాక మార్కెటింగ్ ఎలా చేసుకోవాలో రైతులకు అవగాహన కలిగిస్తామని చెప్పారు. ధాన్యానికి సంబంధించి తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండడం అవసరమని చంద్రబాబు స్పష్టం చేశారు. గోనె సంచుల పంపిణీలో రైస్ మిల్లులు పొరపాట్లు చేస్తున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, 5 కోట్ల గోనె సంచులు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గతంలో మార్కెట్ కమిటీల్లో డ్రైయర్లు ఏర్పాటు చేశామని, తేమ ఎక్కువగా ఉన్న చోట్ల డ్రైయర్లు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. 1,713 రైస్ మిల్లులకు గాను 394 మిల్లుల్లో మాత్రమే డ్రైయర్లు ఉన్నాయని వివరించారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు రైతుకు అవకాశం ఉండాలని భావిస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ యంత్రాలు వచ్చాక రైతులు సంతోషంగా ఉన్నారని, ఎక్కువ దిగుబడికి కారణాలేంటి అనే అంశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇటీవల డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ ఎక్కువవుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా అధికారులు పర్యవేక్షిస్తుండాలని సూచించారు.గతేడాది కంటే ఈ ఏడాది, ఈ సమయానికి 40 శాతం ఎక్కువగా ధాన్యం కొనుగోళ్లు జరిగాయని చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే 3.20 లక్షల మంది రైతుల నుంచి 21.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 48 గంటల కంటే ముందే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

# గంటలో తిరుమల శ్రీవారి దర్శనం..

### వారం రోజుల పాటు పైలట్ ప్రాజెక్టు



తిరుమలలో భక్తులు గతంలో మాదిరిగా రోజుల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే ఇబ్బంది లేకుండా, గంటలోనే శ్రీవారి దర్శనం కల్పించేలా చేస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఇటీవలే ప్రకటించారు. ఈ క్రమంలో, గంటలో శ్రీవారి దర్శనం కార్యాచరణకు తొలి అడుగు పడింది. వారం రోజుల పాటు చేపట్టే పైలట్ ప్రాజెక్టుకు నేడు శ్రీకారం చుట్టారు. గంటలోపే దర్శనం విధివిధానాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మొదట భక్తుల ఆధార్ కార్డు నెంబర్, ఫేస్ రికాగ్నిషన్ తీసుకుని రసీదు ఇస్తారు. స్వామివారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ కూడా ఇస్తారు. టోకెన్ లో నిర్దేశించిన సమయానికి భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోవాలి. ఫేస్ రికాగ్నిషన్ స్కానింగ్ అనంతరం వారిని క్యూలైన్ లోకి అనుమతిస్తారు. ఆ విధంగా క్యూలైన్ లోకి ప్రవేశించిన భక్తులు గంటలోపే శ్రీవారిని దర్శించుకుని ఆలయం నుంచి బయటికి వచ్చేస్తారు. ఈ తరహా టోకెన్ల జారీకి టీటీడీ 45 కౌంటర్లు ఏర్పాటు చేయనుంది. సిబ్బందితో పనిలేకుండా ఏఐ టెక్నాలజీని విస్తరించాలని టీటీడీ భావిస్తోంది. నాలుగు విదేశీ సంస్థలు ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ముందుకు రాగా, ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. గంటలోపు దర్శనం పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే... ఈ నెల 24న జరిగే టీటీడీ పాలకమండలి సమావేశంలో ఆమోద ముద్ర వేస్తామని చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

### మంత్రి నారా లోకేశ్ సమక్షంలో..

# మరో రెండు కీలక ఒప్పందాలు...

- ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్న ఫిజిక్స్ వాలా, టీబీఐ
- మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఒప్పందాలపై సంతకాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యమన్న నారా లోకేశ్



అమరావతి: అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్-టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి.ఫిజిక్స్ వాలా ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో AI-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ .. యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది.

2 వ పేజీలో

## మహిళలకు ఉచిత బస్సు అమలు పై ప్రభుత్వం తాజా ప్రకటన



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్ అమలు పైన ఫోకస్ చేసింది. ఇప్పటికే పెన్షన్ రూ 4వేల కు పెంపుతో పాటుగా.. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తోంది. ఇక.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు పైన కొంత

2 వ పేజీలో

### ‘ఆ చట్టాలు మీ భర్తలపై ఆయుధాలుగా వాడేందుకు కాదు’..

## మహిళలకు సుప్రీంకోర్టు హితవు

- వేధింపుల నుంచి మహిళల రక్షణ కోసమే కఠిన చట్టాలు చేశామన్న కోర్టు
- వివాహం అనేది కమర్షియల్ వెంచర్ కాదని వ్యాఖ్య
- విడాకుల సమయంలో భరణం రీజనబుల్‌గా ఉండాలని సూచన



న్యూఢిల్లీ : అత్తింటి వారి వేధింపుల నుంచి రక్షణ కోసం, మీ సంక్షేమం కోసం చేసిన కఠిన చట్టాలను ఆయుధాలుగా మారుచుకోవద్దని సుప్రీంకోర్టు మహిళలకు హితవు పలికింది. ఆ చట్టాలు మీ రక్షణ కోసమే కానీ భర్తలపై ఆయుధాలుగా ప్రయోగించేందుకు కాదని చెప్పింది. వివాహం అనేది కమర్షి యల్ వెంచర్ కాదని వ్యాఖ్యానించింది. విడాకుల సమయంలో కోరే భరణం రీజనబుల్ గా ఉండాలే తప్ప విడిపోయిన భర్తను రోడ్డు మీదికి ఈడ్చేలా కాదని పేర్కొంది. ఈమేరకు గురు వారం ఓ విడాకుల కేసులో తీర్పు వెలువరిస్తూ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ నాగరత్న ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివాహం తర్వాత భర్తపై ఆధారపడిన భార్య.. విడాకుల తర్వాత ఇబ్బంది పడ కూడదనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిందే భరణం అని సుప్రీంకోర్టు పేర్కొంది. మాజీ భాగస్వామి ఆర్థిక స్థాయికి సరిసమానంగా ఉండేలా భరణం నిర్ణయించలేమని స్పష్టం చేసింది.

2 వ పేజీలో

### సహజీవనం, స్వలింగ వివాహాలపై ..

## నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

- ఇవి రెండూ సమాజ విధ్వంసానికి కారణమవుతాయన్న గడ్కరీ
- ఇవి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఒక పురుషుడికి ఇద్దరు భార్యలను అనుమతించాల్సి వస్తుందని వ్యాఖ్య
- పిల్లల్ని కనడం, వారిని సక్రమంగా పెంచడం తల్లిదండ్రుల విధి అన్న గడ్కరీ



న్యూఢిల్లీ : సహజీవనాలు, స్వలింగ వివాహాలపై కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రెండూ తప్పుడు పద్ధతులని పేర్కొన్న మంత్రి.. వీటి వల్ల సమాజం ధ్వంసమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సమాజంలో కొన్ని నిబంధనలు ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరు అనుసరి ంచాలని సూచి ంచారు. స్వలింగ వివాహాలు సమాజ విచ్ఛిన్నానికి కారణమ వుతాయన్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో మాట్లా డుతూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. లివిన్ రిలేషన్లు, స్వలింగ వివాహాలను అంగీ కరి స్తూ పోతే భవిష్యత్తులో ప్రభుత్వాలు ఒక పురుషుడికి ఇద్దరు భార్యలను అనుమతించే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.

2 వ పేజీలో

# ఏపీ రైతు సంఘం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి




రాయల్ జర్నలిజం రాయచోటి డిసెంబర్ 20: జనవరి నెల 8 న జరిగే ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం రాయచోటి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ జనవరి 8 న రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హోం లో జరిగే ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలకు అన్నమ య్య జిల్లాలోని రైతులు,రైతు సంఘాలు,ప్రజా సంఘాలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశాలకు ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.ఈ జిల్లా మహాసభల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకులకు తెలియజేసి వాటిని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే విధంగా చేయడం ద్వారా రైతులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.అన్నమయ్య జిల్లాలో ఉన్న రైతులు ఒకవైపున కరువుతో మరొకవైపున అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రధా నంగా ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించ డంతో పాటు వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మన్నార ు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు,ఏఐటీయూసీజిల్లాప్రధానకార్యదర్శిసాం బశివ, వేణుగోపాల్ రెడ్డి,సలీంసూరితదితర రైతులు పాల్గొన్నారు.

# నేడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామసముద్రం డిసెంబర్ 20 రాయల్ జర్నలిజం. మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ వైఎస్ఆర్సిపి జండా దగ్గర నేడు 10 గంటల 30 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి నిసార్ అహ్మద్, ఎక్స్ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎక్స్ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి మాట్లాడుతూ మన రామసముద్రం మండల వైయస్సార్సీపి పార్టీ నాయకులు,మండల కన్వీనర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, జడ్పిటిసి,ఎంపీపీలు,సర్పంచులు, పంచాయతీ వార్డు మెంబర్లు, జె సి ఎస్ కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు,సభ్యులు, వైయస్సార్ పార్టీ అనుబంధ సంఘాలు కన్వీనర్లు గృహ సారదులు, రైతులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# ప్రణాళిక బద్ధంగా ఇండ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి



రాయల్ జర్నలిజం రాయచోటి డిసెంబరు 20: జిల్లాలో ప్రణాళిక బద్ధంగా ఇండ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లాలో ఇండ్ల నిర్మాణ ప్రగతి, 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, వ్యక్తిగత మరుగుదొడ్ల జియో టాగింగ్ అంశాలలో ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఈ, ఏఈ, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిఆర్డిఏ ఏపీఎం, డ్వామా ఏపిఓ, పంచాయతీ సెక్రెటరీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పేదలందరికీ ఒక గూడు కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇప్పటికే ఇండ్లు మంజూరై వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి. వారం వారం స్టేజివారీగా ఇండ్ల నిర్మాణంలో తప్పనిసరిగా ప్రగతి సాధించాలి. విధుల పట్ల బాధ్యతారహితంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల వారీగా ఆయా స్టేజిలలో పెండింగ్లో ఉన్న ఇండ్లు ఎన్ని, వాటిని ఏ విధంగా పూర్తి చేస్తారు ఇందుకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక ఏమిటి, ఇందులో వారం, పక్షం, మాసవారీగా ఏ విధంగా లక్ష్యాన్ని పూర్తి చేస్తారన్న వివరాలను



ఎంపీడీవో హౌసింగ్ మండల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రతి బుధవారం హౌసింగ్ ఏఈ మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏపీవో, ఏపీఎం, పంచాయితీ సెక్రటరీలతో... స్టేజి వారి గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీడీవో సమావేశం నిర్వహించి గృహ నిర్మాణంలో ప్రగతి సాధించాలన్నారు. అలాగే ఎంతమ ందికి రుణాలు అవసరము, మొదటి రుణం ఎంతమంది పొందారు, రెండవ రుణానికి ఎంత మందికి అర్హత ఉంది, ఎంతమందికి రుణాలు మంజూరు చేశారన్న వివరాలను సమర్పించాలని సూచించారు. ప్రతి శనివారం వారి పరిధిలోని ఒక లేఅవుట్ ను తప్పనిసరిగా సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీరో శాతం ప్రగతి ఉన్న సచివాలయాల కార్యదర్శులతో సమీక్షించి కారణాలు అడిగి తెలుసుకుని, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలన్నారు. హౌసింగ్, డిఆర్డిఏ డ్వామా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే గృహ నిర్మాణంలో ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఇక్కడ సమన్వయం కొరవడరాదని, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. వచ్చేవారం మరలా సమీక్షిస్తామని, అప్పటికి స్టేజి వారి ప్రగతి సాధించని వారిపై తప్పనిసరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్, డిఆర్డిఏ పీడీలు శివయ్య, సత్యనారాయణ, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ డిఈ,ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపిఎం, ఏపీవో, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి సాంకేతికతను రాష్ట్రానికి తీసుకువచ్చి..

# యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు సీఎం కృషి




ఏలూరు/నూజివీడు,రాయల్ జర్నలిజం : డిసెంబర్ 20 : ప్రపంచస్థాయి సాంకేతికతను రాష్టానికి తీసుకువచ్చి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు ట్రిబుల్ ఐటీ లో శుక్రవారం 'మెగా జాబ్ మేళా' ను మంత్రి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నార న్నారు. రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అంతేకాక ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా ప్రత్యేక పారిశ్రామిక పాలసీని రూపొందిస్తున్నామన్నారు. పాపులేషన్ సెన్సస్ లాగా 'స్కిల్ సెన్సస్' నిర్వహించి ప్రతీ ఇంటిలో యువత ఏ అంశంలో నైపుణ్యం కలిగి ఉన్నది సెన్సస్ చేపడుతున్నామన్నారు. అంతేకాక ప్రపంచస్థాయి సంస్థలు మన రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నామని, వారికి కావలసిన రంగంలో మన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఆయా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ హబ్ లు ఏర్పాటుచేసి, యువతను అన్ని రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 2047 స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉద్యోగ కల్పన అంశానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మంత్రి చెప్పారు. ఎన్టీపీసీ సంస్థ 1. 87 లక్షల కోట్ల రూపాయలతో సంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి యూనిట్ స్థాపించనున్నదని, దీని ద్వారా 1. 06 లక్షల మంది యువత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. .విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఇటీవల విదేశీ పర్యటనలో గూగుల్ సంస్థ తో సంప్రతించి గూగుల్ సంస్థ తన యూనిట్ ను రాష్ట్రంలో నెలకొల్పేలా చర్యలు తీసుకున్నారన్నారు. అదేవిధంగా వేల కోట్ల రూపాయలతో మన రాష్ట్రంలో తన యూనిట్ ను నెలకొల్పేందుకు వచ్చిన మిట్టల్ స్టీల్ సంస్థ గత ప్రభుత్వ హయాం లో పరిస్థితులు అనుకూలించని కారణంగా ఒరిస్సా లో నెలకొల్పేందుకు ఆలోచిస్తుండగా, ముఖ్యమంత్రి చొరవతో తిరిగి మన రాష్ట్రంలో నెలకొల్పేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకుందన్నారు. రిలయన్స్ సంస్థ 65 వేల కోట్ల రూపాయలతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్లు నెలకొల్పేలా మంత్రి లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఈ విధంగా ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు, అదే స్థాయి టెక్నాలజీ తో తమ యూనిట్లను మన రాష్ట్రంలో నెలకొల్పి మన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపి, ప్రతీ ఇంటికి ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామికవేత్తలను రూపొందిస్తే రాష్ట్రం అభివృద్ధి బాటలో నిలబడడంతో పాటు, ప్రజలు సంక్షేమ కార్యక్రమాల గురించి ఆలోచించరని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 8 స్కిల్ హబ్స్ లలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళికలో కూడా నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై ప్రత్యేక స్థానం కల్పించామన్నారు. జిల్లాలో ఏ పరిశ్రమలలో ఏ ఏ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి , వాటికి ఏ ఏ విభాగంలో నైపుణ్యం అవసరం అని తెలుసుకుని వాటిల్లో యువతకు శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పనితీరును ప్రశంసించిన మంత్రి పార్థసారథి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పనిచేస్తున్నారని మంత్రి పార్థసారథి కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పేద ప్రజలకు అవగాహన కల్పించి వాటిని వారు సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ్, ట్రిబుల్ ఐటీ విసి అమరేంద్ర కుమార్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయరాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్ర కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు. అనంతరం జాబ్ మేళా కు దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి మరిన్ని హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# మరో రెండు కీలక ఒప్పందాలు...

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్-అండ్-స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు.

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం: నారా లోకేశ్**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టిసారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీకృతం చేయడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ కృషి చేస్తుందని చెప్పారు. ఏఐలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్ట్స్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఉన్నత విద్య ఆధునీకరణకు టీబీఐతో ఒప్పందం**

ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పులపై TBI ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే విద్యా విధానాలను గుర్తిస్తుంది. విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో తృతీయ విద్య ల్యాండ్ స్కేప్ ను మెరుగుపర్చడానికి కృషిచేస్తుంది. ఏపీలో సమగ్ర, స్థిరమైన ఆర్థికవృద్ధి వేదిక ఏర్పాటుకు అవసరమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ప్రస్తుత వ్యవస్థలో నైపుణ్య అంతరాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాలను అమలుచేసేందుకు ఏపీ ప్రభుత్వంతో టీబీఐ కలిసి పనిచేస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంలో సహకరిస్తుంది.

# మహిళలకు ఉచిత బస్సు అమలు పై ప్రభుత్వం తాజా ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

కాలంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వానికి ఆర్టీసీ అధికారులు నివేదిక ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ పథకం అమలు పైన తాజా ప్రకటన చేసింది.

**ప్రభుత్వం కసరత్తు :** ఏపీలో మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అమలు దిశగా ఆర్టీసీ అధికారుల నుంచి నివేదిక కోరారు. తెలంగాణ, కర్ణాటకలో పర్యటించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు అక్కడ అమలు అవుతున్న ఈ పథకం గురించి పూర్తి సమాచారం సేకరించారు. ఈ పథకం అమలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం పైన పడే ఆర్థిక భారం.. లోటు భర్తీ, మహిళలకు అమలు చేయటం ద్వారా పురుష ల అభిప్రాయాలు.. అటో వాలా నుంచి వస్తున్న అభ్యంతరాల గురించి చర్చించారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు.

**మంత్రి తాజా ప్రకటన :** ఇక, ఇప్పుడు రాష్ట్రంలో ఈ పథకం అమలు పైన రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేసారు. త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి ప్రారంభించారు. కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

**సంక్రాంతికి ప్రారంభం :** కొత్త సంవత్సరం ప్రారంభమైన తరువాత జనవరి నెలలోనే ఈ పథకం అమలు దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సంక్రాంతి వేళ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి తీసుకు రావాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న బస్సుల సంఖ్య.. పెంచాల్సిన అవసరం.. ఏ కేటగిరీ బస్సుల్లో ముందుగా అమలు చేయాలనే అంశం పైన అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఏసీ బస్సులు మినహా అన్ని కేటగిరీల్లోనూ అమలు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా సమాచారం. దీంతో, సంక్రాంతికి ఈ పథకం అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మహిళలకు సుప్రీంకోర్టు హితవు

(మొదటి పేజీ తరువాయి)

సామజిక పరిస్థితులు, జీవనశైలి ఆధారంగా భరణాన్ని రీజనబుల్ గా నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపింది. ఇటీవల బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.భార్య వేధింపులు, భరణంగా భారీ మొత్తం డిమాండ్ చేయడం, తప్పుడు కేసులతో కోర్టుల చుట్టూ తిప్పడంతో తీవ్ర ఆవేదనకు గురైన అతుల్ సుభాష్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన రాసిన ఆత్మహత్య లేఖ, సెల్ఫీ వీడియో దేశవ్యాప్తంగా సంచలనంగా మారాయి. మహిళల కోసం చేసిన చట్టాలతో మగవాళ్లను వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

# నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల తాను బ్రిటిష్ పార్లమెంటును సందర్శించినప్పుడు ఆ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఏంటని యూకే ప్రధాని, ఆ దేశ విదేశాంగ మంత్రిని అడిగానని, దానికి వారు బదులిస్తూ.. దేశంలోని యువత వివాహాలపై ఆసక్తి చూపడం లేదని, బదులుగా సహజీవనాలను ఎంచుకుంటున్నారని, దేశంలో ఇదే అతిపెద్ద సమస్యగా మారిందని వారు చెప్పారని గడ్కరీ గుర్తు చేసుకున్నారు. లింగ నిష్పత్తిని సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని, పెళ్లి చేసుకున్న జంటలు పిల్లల్ని కనాలని చెప్పారు. 1500 మంది స్త్రీలకు 1000 మంది పురుషులే ఉన్న స్థితికి సమాజం చేరుకున్నప్పుడు పురుషుడికి ఇద్దరు భార్యలను అనుమతించాల్సి వస్తుందని పేర్కొన్నారు. పిల్లల్ని కనడం, వారిని సరిగా పెంచడం తల్లిదండ్రుల విధి అని గడ్కరీ తెలిపారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది

ఏలూరు,,రాయల్ జర్నలిజం డిసెంబర్ 20 : పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. తమ సమస్యలు పరిష్కారమవ్వడంతో కృతజ్ఞతాపూర్వకంగా కొందరూ, తమ సమస్యల పరిష్కారం కోరుతూ మరికొందరూ చేరుకుంటూ ఉండడంతో ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిత్యం ప్రజలతో నిండి ఉంటుంది. ఇదేక్రమంలో శుక్రవారం కూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కొందరు తమకు ఇల్లు కట్టుకునేందుకు రుణాలు మంజూరు చేయించాలని కోరగా, మరికొందరు ఉద్యోగులు బదిలీల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా తాను కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు మామిళ్ళపల్లి పార్థసారథి, పెద్దిబోయిన శివప్రసాద్, అమరావతి అశోక్, ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మట్టి తరలిస్తే చర్యలు: సి ఐ దొరరాజు



మండపేటరాయల్ జర్నలిజం నియోజకవర్గం లో అక్రమ ఇసుక మట్టి తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని మండపేట రూరల్ సీఐ పీతల దొర రాజు హెచ్చరించారు.కపిలేశ్వరపురం మండలం కేదార్లంక లో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి ని తరలిస్తున్న మూడు టిప్పర్ లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు మండపేట రూరల్ సీఐ పి. దొర రాజు మీడియా కు తెలిపారు. తమ ఎస్.ఐ డి. రవి కుమార్ లారీ లను అంగర పోలీసు స్టేషన్ కు తరలించి తదుపరి చర్యలు నిమిత్తం మైనింగ్ శాఖాధికారులకు నివేదిక ఇచ్చారన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి నీ తరలిస్తున్నట్లు అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మండపేటరాయల్ జర్నలిజం గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని మండపేట ఈఓ పిఆర్డి డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండపేట మండల పరిషత్ కార్యాలయం లో జిపిడిపి, బిపిడిపి శిక్షణ కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. వైస్ ఎంపిపి లు పసుమర్తి నాగేశ్వరరావు, గజ్జి వేంకట రమణ లు అధ్యక్షత వహించారు. ఈఓపియర్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి తో వుందన్నారు. ఇందుకు అనుగుణంగా ఆయా పంచాయితీ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ లు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పంచాయితీలకు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సూపరింటెండెంట్ వీ ఎన్ ప్రసాద్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళిక తయారీ పై శిక్షణ




సీతానగరం రాయల్ జర్నలిజం మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2025 ,26 అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ తరగతులు నిర్వహించారు. జి పి డి పి ట్రైనింగ్ నిర్వహించుటకు 2025 26 సంవత్సరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు సెలెక్ట్ చేసిన నెంబర్స్ జెడ్పిటిసి, ఎంపీపీ ,ఎంపీటీసీ ,అలాగే సర్పంచ్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జోస్నా ,జడ్పిటిసి చల్లమల్ల వెంకటలక్ష్మి ,మండల ప్రజా పరిషత్ అధికారి ఎం భారతి పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులకు విస్తరణ అధికారి కెవిఎస్ మూర్తి, ఏపీవో కే నాగ శేష వేణి పాల్గొనగా. శిక్షణ తరగతులను ఆర్ సుజాత , కె స్టీఫెన్ నిర్వహించారు. ఈ సదస్సులో వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్. కుంచ చంద్ర భాస్కర్. పోశయ్య. తేజ సర్పంచ్లు పాల్గొన్నారు.

## మరమ్మత్తు పనుల వద్దకు వచ్చి తమాషాలు చేస్తే ఊరుకోం: ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి రాయల్ జర్నలిజంవైసీపీ నాయకులు పనులు చేసే దగ్గరికి వచ్చి తమాషాలు చేస్తే ఊరుకోమని నాణ్యత లోపిస్తే చెప్పండి తప్ప రాజకీయాలు చేస్తే సహించేది లేదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి హెచ్చరిక ధోరణిలో చెప్పారు .శుక్రవారం అనపర్తి నుండి ద్వారపూడి వైపు వెళ్లే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూరోడ్డు మరమ్మత్తుల పనిలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది రూపాయలు కూడా కెనాల్ రోడ్డు మరమ్మతులు కేటాయించలేదని అందుకే అధ్వానంగా తయారయ్యాయన్నారు. పండగ లోపు గుంతలు లేని ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారన్నారు. ఈ ప్యాచ్ వర్క్ పూర్తి అయితే రాజమండ్రి వెళ్లే ప్రయాణికులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం టిడిపి అధ్యక్షులు దత్తుడు శ్రీను అనపర్తి డి సి కమిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మల్లిడి ఆదినారాయణ రెడ్డి, బాబా, బాసి, బాబురావు మరియు ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ క్విజ్ విజేతలకు వేగుళ్ళ అభినందనలు



మండపేటరాయల్ జర్నలిజం రాజమండ్రి లో జరిగిన రిలయన్స్ క్విజ్ పోటీ లో విజేతలను మండపేట ఎమ్మెల్యే రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగే శ్వరరావు అభినందించారు. వరుసగా 8వ సారి ఫైనల్ కు చేరుకుని జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకున్న ఏకైక పాఠశాల గా మండపేట శ్రీ గౌతమి మున్సిపల్ హైస్కూల్ నిలిచింది. ఇప్పటివరకు మొత్తం వరుసగా 8 సంవత్సరాల నుండి 10 లాప్టాప్ లు ,6 శామ్సంగ్ టాబ్ లు గెల్చుకున్న ఏకైక పాఠశాల గా రికార్డు సాధించింది.విద్యార్థినిలు దీక్షిత గీత శ్రీ కి ఒక్కొక్కటి రు 42 వేలు విలువ గల రెండు లాప్టాప్ లను బహుమతులుగా అందజేశారు. వరుసగా ఎనిమిది సంవత్సరాల నుండి విజయాలను సాధిస్తున్న విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు, గైడ్ టీచర్ రామచంద్ర రెడ్డి ని, విజయం సాధించిన విద్యార్థినులు గీత శ్రీ, దీక్షితలను, కౌశల్ క్విజ్ 2024లో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన ఉంగరాల విశిష్ట నాగసాయి ప్రజ్ఞ ను మండపేట నియోజకవర్గం శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. సూర్యలత , రామచంద్రారెడ్డి, విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌతమి సూపర్ బజార్లో అవినీతి జరిగితే నిరూపించాలి



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం: గౌతమి సూపర్ బజార్ వ్యవహారంలో అవినీతి జరిగితే నిరూపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డర్ చిన్న, గేడి అన్నపూర్ణ రాజు లు పేర్కొన్నారు శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్లో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు దేశం ప్రభుత్వ అధికారంలో ఉంది కాబట్టి గౌతమీ సూపర్ బజార్ వ్యవహారంలో 5 కోట్లు అవినీతి జరిగితే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ రాజమండ్రి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. రోడ్లు, పార్కులు, తో పాటు మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణం చేసి రాజమండ్రి ని సుందర నగరం గా చేశారని అన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అవినీతిపరుడు అయితే నిరూపించాలని సవాల్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ఆపివేసి రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కారని అన్నారు. మద్యం ధరలు తగ్గించామని టిడిపి నాయకులు అంటున్నారని అయితే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని వాటిని తగ్గించాలని సూచించారు. టిడిపి నాయకులు మాజీ ఎంపీని గాలి ఎంపీ అని విమర్శిస్తున్నారని మేము కూడా ధూళి ఎమ్మెల్యే అని విమర్శించగలమని అన్నారు. ఉన్నత పదవులలో ఉన్న వారిని గౌరవించుకోవడం మన సాంప్రదాయమని గుర్తు చేశారు. దళిత యువకుడు పులి సాగర్ మాట్లాడుతూ ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లో సీ ఐ తనను అర్ధ నగ్నంగా కూర్చోబెట్టడం వెనక ఎమ్మెల్యే హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే స్పందించకపోవడం సోచనీయమని అన్నారు. సంఘటన జరిగినా రోజు పోలీసు స్టేషన్ లో సీ సీ టీవీ ఫుటేజ్ బయట పెట్టమని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార చంటి, నందం స్వామి, మునీశ్వర్, కొమ్మోజు దుర్గారావు, గౌరీ శంకర్, బూరా కనక లింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం భారత రాజ్యాంగ రూపశిల్పి, రాజనీతి కోవిదుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి గురించి కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షా గారు ఈనెల 17వ తారీఖున రాజ్యసభలో మాట్లాడుతూ తీవ్ర అభ్యంతరకరమైన, అమర్యాదకరమైన వ్యాఖ్యలు చేసిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు ఉదయం 11 గంటలకు రాజమహేంద్రవ రంలోని గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమిత్ షాకు వ్యతిరేకంగా మరియు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద పెట్టున నిరసన నినాదాలు చేశారు. భారతదేశంలో కోట్లాదిమంది గౌరవించే భారత దేశ గొప్ప నాయకులలో ఒకరైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి గురించి ఉన్నతమైన పదవులలో ఉన్న వ్యక్తి అయిన కేంద్ర మంత్రి అమిత్ షా ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా అమిత్ షా మన భారతదేశ రిపబ్లిక్ పునాదులను దెబ్బతీసే ప్రయత్నం చేశారని, భారత దేశ సామాజిక సామరస్యానికి ముప్పు వాటిల్లేటివంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ అమిత్ షా గారిని మంత్రి మండలి నుంచి బత్రఫ్ చేయాలని, అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని, భారతదేశంలో కోట్లాదిమంది ప్రజలు అంబేద్కర్ గారిని దేవుడు లాగా కొలుస్తారని అటువంటి అంబేద్కర్ గారిని కించపరిచే మాటలు మాట్లాడటం కడుసోచనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, తూర్పుగోదావరి జిల్లా హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ పట్నాల శ్రీనివాస్, పిసిసి సభ్యులు అబ్దుల్లా షరీఫ్, రాజానగరం నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ వడియార్, రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ తడాల కొండరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబి, ప్రభాకర్ చౌదరి, దొంతుమల్ల రామ కుమార్, శాఖ పుల్లారావు, దెయ్యాల రాజు, జాల నటరాజ్, పి ఎస్ ఎన్ రాజు, మహమ్మద్ అలీ, షేక్ జయలలిత, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విజ్ఞానంతోనే ఉన్నత శిఖరాలకు చేరుతాం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవు
- లూథరన్ ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్లు బహూకరణ



రాజమహేంద్రవరంరాయల్ జర్నలిజంబాగా చదివి మన విజ్ఞానానికి... ప్రతిభను తోడు చేస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హితవుపలికారు. స్థానిక జాంపేటలోని లూథరన్ ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలకు జనసేన పార్టీ నాయకులు సంగిత వీరబాబు సహకారంతో సమకూర్చిన రెండు కంప్యూటర్లను పాఠశాల యాజమాన్యానికి, అలాగే ఒక వృద్దురాలికి రూ. 4వేలు పెన్షన్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ), అధ్యక్షులు వై శ్రీను, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్ తదితరులతో కలిసి పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్లు అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. విద్యార్థుల్లో సాంకేతిక ప్రతిభను మెరుగుపరిచేందుకు కంప్యూటర్లు అందచేసిన వీరబాబు, విద్యార్థులకు డైనింగ్ హాల్ కోసం షెడ్డు నిర్మించేందుకు ముందుకు వచ్చిన దేవీచౌక్ సంఘం అధ్యక్షులు శ్రీను, పాఠశాలకు 400 పుస్తకాలు, పెన్నులు అందచేసిన మారిశెట్టి శ్యామ్‌లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. అనుశ్రీ సత్యనారాయణ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే వారికి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు విద్యాబుద్ధలు చెప్పాలన్నారు. అదే తరుణంలో విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని జ్ఞానం పెంచుకోవాలని సూచించారు. వై శ్రీను మాట్లాడుతూ విద్యార్థులకు, పాఠశాలకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. మరింతమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతతకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, నగర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు సాల్మన్ రాజు, నాయకులు పిల్లి శ్యామ్, ఉర్ల%శీ%కల లోకేష్, జమ్మి కృష్ణ, కందికొండ అనంత్, అనూప్ జైన్, బి శివారెడ్డి, షేక్ బషీర్, సలాది ఆనంద్, సరస్వతి, జాంపేట లూథరన్ ఎయిడెడ్ హై స్కూల్ కరెస్పాండంట్ ఎమ్. విజయ, హెడ్ మిస్ట్రెస్ ఎన్. మేరీ పెరల్స్, స్టాఫ్ సెక్రటరీ టి. మార్టిన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

## మెప్మా ఆధ్వర్యంలో..
# జీవనోపాధుల జాతర వర్క్ షాప్



**విజయవాడ,**రాయల్ జర్నలిజం మెప్మా ఆధ్వర్యంలో జీవనోపాధుల వర్క్ షాప్ అందర్నీ ఆకట్టుకుంది. వర్క్ షాప్ కు మంత్రి నారాయణ హాజరయ్యారు. మున్సిపల్ శాఖ కార్యదర్శి కన్నబాబు, మెప్మా ఎండీ తేజ్ భరత్, జిల్లాల పీడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మంత్రి నారాయణ కామెంట్స్...
మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.
మెప్మాలోని లక్ష మంది మహిళలతో ఎంఎస్ ఎంఈల ఏర్పాటు.
తలసరి ఆదాయం పెంపు కోసం వందరోజుల ప్రణాళిక
ఇంటికొక వ్యాపారవేత్త ఉండాలనే సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి.
మెప్మా ప్రొఫైలింగ్ యాప్ ద్వారా ఇప్పటివరకూ 90 శాతం మంది సభ్యుల మ్యాపింగ్ పూర్తి.




మహిళలకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో మెప్మా సిబ్బంది బాగా పని చేయాలన్నారు మంత్రి నారాయణ.



# వాళ్ళు...ప్రజల జీవితాలతో చెలగాటమాడారు

## కక్షపూరితంగా "కుప్పం"లో అభివృద్ధి లేకుండా చేశారు
## పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం
## ఇకపై అభివృద్ధిలో కుప్పం దేశానికే రోల్ మోడల్ కాబోతోంది
## డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితాల్లో చంద్రబాబు వెలుగులు నింపారు
## వానగుట్టపల్లిలో మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి

**కుప్పం,**రాయల్ జర్నలిజం గత ప్రభుత్వం సొంత జేబులు నింపుకోవడానికి ప్రజల జీవితాలతో చెలగాటమాడిందన్నారు సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి. అభివృద్ధి అన్నమాట వినపడకుండా అరాచకం సృష్టించారని నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం లేని సమాజం చంద్రబాబు కలన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే ఆయన కోరిక అన్నారు ఆమె. రెండో రోజు కుప్పం పర్యటనలో భాగంగా వానగుట్టపల్లి గ్రామంలో భువనేశ్వరి పర్యటించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను నేరుగా అడిగితెలుసుకున్నారు. అనంతరం, మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

**డ్వాక్రా ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక భరోసా:** మహిళలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చంద్రబాబు ప్రత్యక్షంగా చూశారన్నారు భువనేశ్వరి. డబ్బు కోసం ఆడబిడ్డలు కష్టపడకూడదు, ఎవరిపైనా ఆధారపడకూడదు అనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. ఒకప్పుడు రూ. వందా, రెండు వందల కోసం తండ్రి పైనో, భర్త పైనో ఆధారపడిన మహిళలు.. నేడు నేరుగా బ్యాంకుకు వెళ్లి లక్షల రూపాయిల లావాదేవీలు నడుపుతున్నారంటే, అందుకు చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా సంఘాలే కారణం అంటూ పేర్కొన్నారు. నేను కోరుకునేది ఒకటే...మహిళలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలి. తాము సంపాదించిన డబ్బును ఖర్చు చేసుకునే హక్కు వారికి ఉంటుంది. మహిళలు ఆనందంగా ఉంటే ఆ కుటుంబం కూడా సంతోషంగా ఉన్నట్టే అన్నారు నారా భువనేశ్వరి.

**కుప్పం అభివృద్ధి మా ధ్యేయం:** చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారు. నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్లూ కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంది. మీరు చంద్రబాబుని గెలుపించుకుని ముఖ్యమంత్రిని చేశారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలవబోతోందన్నారు నారా భువనేశ్వరి.


**మోడల్ మున్సిపాలిటీగా కుప్పం:** కుప్పం ను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా అభివృద్ధి పనులకు మొదటి విడతగా రూ. 45 కోట్లను



ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ నిర్మాణం కోసం రూ. 110 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం, గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం రూ. 1కోటి 40 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కుప్పం మున్సిపాలిటీలో సుమారు వెయ్యి లైట్లు కొనుగోలు చేసి వీధి దీపాలను అమర్చారు. పేదల ఆకలి తీర్చేందుకు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు జరిగింది. వచ్చే ఏడాది జూలై నాటికి హంద్రినీవా పూర్తయితే అందరికీ నీటి కష్టాలు తీరుతాయి. అలాగే కుప్పంలో ఎలీవ్ ఏర్పాటు కాబోతోంది. దీని వల్ల మహిళలకు ఉపాధి లభించడంతో పాటు వారే నలుగురికి ఉపాధి కల్పించే పరిస్థితులు వస్తాయి.

**వానగుట్టపల్లి నుంచి ఇక వలసలు ఉండవు:**ఈ గ్రామంలో 45 పొదుపు సంఘాలు ఉన్నాయని చెప్పగానే నాకు సంతోషం అనిపించింది. మీరు ఆర్థికంగా బలోపేతం కావడానికి , స్వయం ఉపాధి పొందేందుకు అన్ని విధాలా సహకరిస్తాము..ఇకపై ఈ గ్రామంలో వలసలు అనే మాట వినపడదు. ఇప్పటికే గ్రామంలో మూడు వాటర్ ట్యాంకులు, ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ , బోర్స్ వెల్స్ వేయించాము. మీ అందరి సొంతింటి కల నెరవేరుస్తాం. కుప్పంలో మొత్తం 15,323 కొత్త ఇళ్లు నిర్మించబోతున్నాము. ప్రతి ఒక్కరి ఇళ్లపై ఉచితంగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారన్నారు భువనేశ్వరి. అలాగే, గుంతలు లేని రహదారులు నిర్మించబోతున్నాము. యువత భవిష్యత్ ను నాశనం చేసే గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందన్నారు ఆమె.

**సమస్యల పరిష్కారానికి హామీ:** వానగుట్టపల్లి గ్రామస్థులు నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మన కుప్పం-మన చంద్రన్న బల్లపై కూర్చోబెట్టారు. గత ఐదేళ్లుగా తాము ఎదుర్కొన్న ఇబ్బందులను , ప్రస్తుతం గ్రామంలో కావాల్సిన అభివృద్ధి పనుల గురించి భువనేశ్వరికి వివరించారు.



సమస్యలన్నింటినీ ముఖ్యమంత్ర చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

## ఆస్పత్రిలో మౌలిక సదుపాయాల కోసం..
# గత ఐదేళ్లలో రూ.3872.6 కోట్లు మంజూరు

- ఏపీలో 3 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు ఆమోదం
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ వెల్లడి
- లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి



**ఏలూరు,**రాయల్ జర్నలిజం గత ఐదేళ్లలో ఏపీలో ముఖ్యంగా ఏలూరు జిల్లా పరిధిలో ఆసుపత్రుల నిర్మాణం, వర్గోన్నతికి సంబంధించి వివిధ పథకాల కింద ఎన్ని నిధులు కేటాయించారని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇచ్చారు.గత ఐదేళ్లలో ఏపీకి ఎన్.హెచ్.ఎం పథకం కింద 6 పీ.హెచ్.సిలు మంజూరు చేయగా 5 పూర్తయ్యాయన్నారు. ఏలూరు జిల్లాకు నాలుగు మంజూరు చేయగా పురోగతిలో ఉన్నట్లు, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ వింగ్స్ ఏపీకి 4 మంజూరు చేయగా 3 పూర్తయినట్లు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ఏపీకి 2,727, ఏలూరు జిల్లాకు 107 మంజూరు చేయగా పూర్తయినట్లు, 15వ ఆర్థిక సంఘం కింద బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఏపీకి 334 మంజూరు చేయగా 35, ఏలూరు జిల్లాలో 15 మంజూరు చేయగా ఒకటి పూర్తయినట్లు, ఏపీకి 9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మంజూరు చేసినట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్ ఏపీకి 26 మంజూరు చేయగా 13 పూర్తయినట్లు, ఏలూరు జిల్లాకు ఒకటి మంజూరు చేసినట్లు, క్రిటికల్ కేర్ బ్లాగ్స్ ఏపీకి 24, ఏలూరు జిల్లాకు ఒకటి మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు.గత ఐదేళ్లలో నేషనల్ హెల్త్ మిషన్ కింద మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఏపీకి PM-ABHIM కింద 1271.8 కోట్లు ఆమోదించినట్లు, 2021-22 నుండి 2025-26 వరకు ఏపీకి FC-XV హెల్త్ గ్రాంట్ కింద మొత్తం రూ. 2600.8 కోట్లు చొప్పున మొత్తం రూ.3872.6 కోట్లు ఆమోదించినట్లు మంత్రి బదులిచ్చారు. కేంద్ర ప్రాయోజిత పథకం కింద ప్రస్తుతం ఉన్న జిల్లా రిఫరల్ ఆసుపత్రులతో అనుబంధంగా కొత్త వైద్య కళాశాలల స్థాపనకు ఈశాన్య, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలకు 90:10, ఇతర రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో కేంద్రం అనుమతిస్తుందని, ఈ పథకం కింద ఏపిలో పిడుగురాళ్ళ, పాడేరు, మచిలీపట్నంలో మెడికల్ కాలేజీలతో సహా మూడు దశల్లో 157 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదించగా, ఏపీలోని మూడు మెడికల్ కాలేజీలలో పాడేరు, మచిలీపట్నం పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

# చంద్రబాబు జీవితం ప్రజలకే అంకితం



**నిజం గెలవాలి యాత్రతో ప్రజలకు మరింత చేరువ:** నేను నిజం గెలవాలి యాత్ర చేయాలనుకున్నప్పుడు కొందరు శ్రేయోభిలాషులు వద్దని వారించారు. మహిళ అని కూడా చూడకుండా ఇబ్బంది పెడతారని హితవు పలికారు. కానీ ముందుకు నడిచాను. మన తెలుగుదేశం కార్యకర్తలు నాకు అండగా నిలబడ్డారు. యాత్రలో నేను అన్ని వర్గాల ప్రజలకు స్వయంగా కలుసుకున్నాను. వారు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. గత పాలకులు యువతను గంజాయికి బానిసలు చేసి వారి భవిష్యత్ నాశనం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతోంది. కుప్పం ప్రజలు, రాష్ట్ర ప్రజలకు నేను ఒకటే చెబుతున్నాను. చంద్రబాబు గారు ఏపీని ఖచ్చితంగా నెంబర్ వన్ స్టేట్ చేస్తారని హామీ ఇస్తున్నాను. అంతకుముందు నారా భువనేశ్వరికి మహిళలు పూలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వేదిక సమీపంలో ఉన్న ప్రసన్న అగ్ని మారెమ్మ దేవస్థానంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. ముఖాముఖి అనంతరం ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేయగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

# 23న జరిగే దిశా సమావేశానికి పక్కా నివేదికలతో రావాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం,**రాయల్ జర్నలిజం:ఈ నెల 23న విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన కలెక్టరేట్ మీటింగు హాలులో జరగబోయే దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ/జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ- మానటరింగ్ కమిటీ) సమావేశానికి పక్కా నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం సాయంత్రం సమన్వయ కమిటీ నిర్వహించారు. ఏర్పాట్లు, నివేదికల రూపకల్పన ఇతర అంశాలపై సమీక్షించారు. నిర్ణీత గడువు కంటే ముందుగానే నివేదికలను సమర్పించాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, వాటి మార్గదర్శకాలు, ప్రయోజనాలపై ఆయా విభాగాల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆ రోజు మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో స్థానిక ఎంపీ శ్రీభరత్ అధ్యక్షతన సమావేశం జరగనుందని, సంబంధిత ఏర్పాట్లు చేయాలని జడ్పీ సీఈవోను, ఇతర అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తితో పాటు వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వానికి భారీ విరాళం.. కళ్లు చెదిరే మొత్తంలో చెక్కు



అమరావతి : తిరుపతి సమీపంలో శ్రీసిటీ పరిశ్రమలు రూ.కోటి విరాళాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తిరుపతి జిల్లా విపత్తు సహాయ నిధికి అందించాయి. ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ యువరాజ్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం సమక్షంలో శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఈ విరాళం చెక్కును జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్‌కు అందజేశారు. శ్రీసిటీ, పరిశ్రమల భాగస్వామ్య సమష్టి కృషిని యువరాజ్ ప్రశంసించారు. శ్రీసిటీలోని ప్రముఖ జపనీస్ పరిశ్రమ టీహెచ్‌కే ఇండియా రూ.29 లక్షల విలువైన అంబులెన్స్‌ను శ్రీసిటీలోని ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్ఏ)కి విరాళంగా ఇచ్చింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరో భారీ విరాళం అందింది. తిరుపతి సమీప ంలోని శ్రీసిటీలో పరిశ్రమల తరపున.. సీఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత)లో భాగంగా భారీ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా విపత్తు సహాయ నిధి కోసం రూ.కోటి విరాళం ఇచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో విరాళం చెక్కును శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్‌కు అందజేశారు. శ్రీసిటీకి చెందిన పరిశ్రమల యజమానులు మానవతా దృక్పథంతో ముందుకురావడం అభినందించారు. విపత్తు సహాయ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో శ్రీసిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని రవీంద్ర సన్నారెడ్డి అన్నారు.ఇటీవల వర్షాలు, వరదలకు తిరుపతి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునర్ నిర్మాణ పనులకు ఈ నిధులను వినియోగించను న్నట్లు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. సూళ్లూ రుపేట ఆర్డీవో కూడా ఈ కార్యక్రమంలో కిరణ్మయి పాల్గొన్నారు. మరోవై సీఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత)లో భాగంగా శ్రీసిటీలోని జపనీస్ పరిశ్రమ టీహెచ్‌కే ఇండియా రూ.29 లక్షల విలువైన అంబులెన్స్‌ను అందజేసింది. ఈ అంబులెన్స్‌ను ఐలా (శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ)కి విరాళంగా ఇచ్చారు. ఈ అంబులెన్స్‌ను పరిశ్రమ లశాఖ కార్యదర్శి ద్వారా ఐలాకు అందించారు. మరోవైపు ముఖ్యమంత్రి సహాయనిధికి మెల్‌బోర్న్ తెలుగు దేశం పార్టీ నేతలు రూ.3 లక్షల విరాళం అందజేశారు. ఈ మేరకు అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. సీఎంను కలిసిన వారిలో లగడపాటి సుబ్బారావు, ముప్పనేని రామ్, ప్రకాష్ ఉన్నారు.మరోవైపు శ్రీసిటీలో ఇసుజు నుంచి లక్షవ వాహనం తయారీ పూర్తికాగా.. దానిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. అంతేకాదు ప్రముఖ ఏసీల తయారీ సంస్థ డైకిన్ కూడా శ్రీసిటీలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో కంప్రెసర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు డీల్ ఓకే కాగా.. 75 ఎకరాల్లో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు.

# కాకినాడ పోర్టులో భారీ ట్విస్ట్‌లు- పుదుచ్చేరి సహా 6 రాష్ట్రాల దందా ..!



అమరావతి : ఏపీలోని కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం పట్టుకునేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేరుగా రంగంలోకి దిగిన తర్వాత కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పవన్ టూర్, రేషన్ బియ్యం ఎగుమతులపై కన్నెర్ర చేసిన తర్వాత అధికారులు రంగంలోకి దిగారు. అప్పటి వరకూ పట్టుకున్న బియ్యాన్ని లైట్ తీసుకున్న వారంతా ఇప్పుడు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భారీ ట్విస్ట్ లు ఎదురవుతున్నాయి.కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై తీగ లాగితే డొంక కదిలినట్లు కొత్త కొత్త విషయాలు తెలుస్తున్నాయి. ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి ఏపీ, తెలంగాణతో పాటు మొత్తం ఆరు రాష్ట్రాలు రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తేలింది. అలాగే ఓ కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి కూడా ఇందులో ఉన్నట్లు తేలింది. ఏపీ, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఛత్తీస్ ఘడ్, బీహార్, జారండ్ నుంచి రేషన్ బియ్యం అక్రమంగా కాకినాడ పోర్టుకు చేరుకుని ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది.ఏపీ పౌరసరఫరాల శాఖ రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే 13 కేసులు నమోదు చేసి 137 మిల్లులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించింది. ఇందులోనే ఏపీ, తెలంగాణతో పాటు మొత్తం ఆరు రాష్టాలు, పుదుచ్చేరి లో మిల్లుల నుంచి ఇలా బియ్యం ఎగుమతి చేస్తున్న సంస్థలకు చేరుతున్నట్లు తేలింది. ముంబై, ఢిల్లీ కేంద్రాలుగా కొంతమంది వ్యక్తులు రేషన్ మాఫియాను నిర్వహిస్తూ ఈ ఎగుమతుల వెనుక ఉన్నట్లు సమాచారం. దీంతో ఇదంతా కేంద్ర, రాష్టాలకు తెలిసి జరుగుతుందని అర్థమవుతోంది.

# ఏపీ నుంచి మరో కొత్త వందేభారత్ స్లీపర్ రైలు?.. ఈ రూట్‌లోనే, సరికొత్త ప్లాన్!


అమరావతి : ఏపీ నుంచి వందేభారత్ రైళ్ల ప్రతిపాదనలు తెరపైకి వస్తున్నాయి.. పలువురు రాష్టానికి చెందిన ఎంపీలు కొత్త వందేభారత్ రైళ్ల ప్రతిపాదనల్ని రైల్వే మంత్రికి అందజేశారు. ఈ క్రమంలో ఏపీకి మరో కొత్త రైలు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు విశాఖపట్నం నుంచి తిరుపతికి కొత్త వందేభారత్ స్లీపర్ సర్వీస్‌పై ప్రతిపాదన వచ్చింది. ఈ మేరకు లోక్‌సభలో ఏపీకి చెందిన ఎంపీ లోక్‌సభలో కోరారు.ఆంధ్రప్రదేశ్‌కు మరో వందేభారత్ రైలు రాబోతుందనే చర్చ జరుగుతోంది. రాష్టం నుంచి ఇప్పటికే కొత్త వందేభారత్ రైళ్లను ప్రారంభించాలని కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లాయి. పలువురు ఎంపీలు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి రిక్వెస్ట్ చేశారు. అయితే కొన్ని రైళ్లపై కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ మేరకు ఒకటి, రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందంటున్నారు. ఈ మేరకు తాజాగా మరో వందేభారత్ రైలు ప్రతిపాదనాలు తెరపైకి వచ్చాయంటున్నారు.విశాఖపట్నం నుంచి వందేభారత్ రైళ్ల సంఖ్యను మరిన్ని పెంచాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. ఇప్పటికే విశాఖపట్నం ఎంపీ విశాఖపట్నం నుంచి వందేభారత్ రైళ్ల సంఖ్యను పెంచాలని కోరారు. విశాఖపట్నం నుంచి బెంగళూరుకు రైలు నడపాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. అయితే తాజాగా మరో ప్రతిపాదనను తీసుకొచ్చారు. విశాఖపట్నం నుంచి బెంగళూరుతో పాటుగా తిరుపతికి కూడా వందేభారత్ నడపాలని ప్రజా ప్రతినిధులు రైల్వే అధికారుల్ని కోరారు. అయితే తిరుపతి, బెంగళూరుకు వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్లాన్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. రైల్వే అధికారుల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ముందుగా విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ క్లాస్ నడిపే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే దీనిపై పూర్తిగా క్లారిటీ రావాల్సి ఉండగా.. కొంత సమయం పడుతుం దని కూడా అంటున్నారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి నాలుగు వందేభారత్ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. విశాఖ పట్నం నుంచి సికింద్రాబాద్‌కు రెండు.. భువనేశర్వ్, దుర్గ్‌కు చెరొకటి నడుస్తున్నాయి. విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ నడిపేందుకు ఆలస్యం అవుతుందని.. కనీసం ఆరు నెలలైనా సమయం పట్టొచ్చంటున్నారు. ఎందుకంటే చెన్నైలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ వందేభారత్ స్లీపర్ క్లాస్ రైళ్లు ఉత్పత్తి చేస్తున్నారు. అయితే తొలి వందేభారత్ స్లీపర్ క్లాస్ జనవరి నాటికి అందుబాటులోకి వస్తుందనే అంచనాలు ఉన్నాయి. దీన్ని బట్టి విశాఖపట్నం కోటా వచ్చేసరికి కనీసం ఆరు నెలలు సమయం పడుతుందని భావిస్తున్నారు. వచ్చే ఏడాది జూన్, జులై నాటికి విశాఖపట్నం-తిరుపతి వందే భఆరత్ స్లీపర్ క్లాస్‌పై మొదలువుతుందని అంచనా వేస్తున్నారు. విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కితే మంచి ఆదరణ



ఖాయం అంటున్నారు. అయితే దీనిపై పూర్తిస్థా యిలో క్లారిటీ రావాల్సి ఉంది. అంతేకాదు తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా ఈ విశాఖపట్నం తిరుపతికి వందేభారత్ స్లీపర్ రైలు అంశాన్ని ప్రస్తావించారు. అలాగే అయోధ్య, వారణా సినికి కూడా ఏపీ నుంచి రైళ్లు నడపాలని కోరారు.మరోవైపు ఇటీవల ఏపీకి మరో కొత్త వందేభారత్ వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. విజయవాడ నుంచి బెంగళూరుకు వయా గుంటూరు, పల్నాడు, రాయలసీమ మీదుగా వందేభారత్ ప్రారంభం అవుతుందనే చర్చ జరుగు తోంది. గతంలోనే స్థానిక ప్రజా ప్రతినిధులు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి కోరగా.. సానుకూలంగా స్పందించినట్లు తెలు స్తోంది. అయితే అధికారికంగా ప్రకటన మాత్రం రావాల్సి ఉంది.

# సూసైడ్ స్పాట్‌గా మారిన ఆ ప్రాంతం.. ఈ ఏడాది ఏకంగా 22 మంది ఆత్మహత్య! ఎక్కడంటే

బాసర : ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధలు, అనారోగ్య సమస్యలు, మానసిక వేదింపులు, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు.. ఒక్కటేమిటి అన్నింటికి శాశ్వత పరిష్కారం ఆ చోటే అన్నట్టుగా మారింది అక్కడి గోదావరి బ్రిడ్జ్. ఏ కష్టమొచ్చినా ఏ నష్టమొచ్చినా ప్రాణాలు తీసుకోవాలన్న ఆలోచన రావడమే ఆలస్యం ఆ వంతెన వద్దకు వెళ్లడం.. క్షణాల్లో ప్రాణాలు తీసుకోవడం.. అంతలోనే విషాద వార్తలు వినాల్సి రావడం. ఇది నిజామాబాద్ నిర్మల్ జిల్లాల సరిహద్దు బాసర గోదావరి వద్ద పరిస్థితి. ఒకటి కాదు రెండు కాదు ఏడాదికి పదుల సంఖ్యలో ఆత్మహత్యలు , వందల సంఖ్యలో ఆత్మహత్య యత్నాలు అన్నట్టుగా మారి.. ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. అలాంటి సూసైడ్ స్పాట్‌ను రక్షణ వలయంలోకి తీసుకొచ్చి ఆత్మహత్యలకు చెక్ పెట్టేందుకు రెడీ అయ్యారు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల. సరిహద్దు జిల్లా పోలీసుల సమన్వయంతో ఈ సూసైడ్ స్పాట్‌ను సేఫెస్ట్ ఏరియాగా మలిచేందుకు రంగంలోకి దిగారు. జ్ఞాన సరస్వతి కొలువైన బాసరలో భవిష్యత్తుపై నమ్మకం పెరిగేలా నిర్ణయాలు ఉండాలి కానీ చావుకేకలు వినిపించకూ డదని ఫిక్స్ అయిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలా.. వం తెన వద్ద ఆ దిశగా ఏర్పాట్లు చేసేం దుకు పూనుకు న్నారు.గతంలోకి వెళితే.. నిర్మల్-నిజామాబాద్ జిల్లాల మధ్య బాసర వద్ద ఉన్న గోదావరి నది ఈ రెండు జిల్లాల వాసులతో పాటు పొరుగునే ఉన్న మహారాష్ట్ర వాసుల ఆత్మహత్యలకు వేదికగా మారింది. గత ఐదేళ్లలలో 108



మంది ఆత్మహత్యచేసుకోగా.. 86 మంది ఆత్మహత్య యత్నాన్ని స్థానికులు అడ్డుకున్న పరిస్థితి. నిర్మల్ జిల్లా వైపు బాసర గ్రామం ఉండగా.. నిజామాబాద్ జిల్లా వైపు యంచ గ్రామం ఉంది. ఎక్కువగా నిజామాబాద్ జిల్లా వాసులే ఈ వంతెన వద్ద ఆత్మ హత్య చేసుకోగా.. మహారాష్ట్ర నాందెడ్ జిల్లా వాసులు సైతం తనువు చాలించేందుకు ఈ పవిత్ర గోదావరి అడ్డాగా మలుచు కోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఈ ఏడాదిలో బాసర వైపు 12 , యంచ వైపు 10 ఆత్మహత్యలు నమోదవగా.. మరో 14 మందిని స్థానికులు కాపాడారు. వరుస బలవన్మ రణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఈ వంతెన వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని.. బలవన్మరణాలను ఆపాలనిరెండు జిల్లాల వాసులు గతం నుండే డిమాండ్ చేస్తున్నా.. ప్రభుత్వాలు, అధకారులు పట్టించుకున్న పాపాన పోలేదు. తాజాగా ఓ కుటుంబం అప్పుల బాధతో కుటుంబ సమేతంగాఇదే వంతెన పై నుండి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకోగా.. ఈ విష యం తెలుసుకున్న నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల చలించిపోయారు. ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయం తీసుకున్న ఎస్పీ.. నిజామాబాద్ పోలీసులతో పాటు ప్రభుత్వ సహకారం, స్థానికుల సహకారం కోరారు. ఇందులో భాగంగానే బుధ వారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్, ఎస్ఐ గణేష్ తో కలిసి బాసర గోదావరి బ్రిడ్జిని పరిశీలించారు. స్థానిక గంగ పుత్రులు, స్థానిక యువకులతో మాట్లాడారు. నది వద్ద పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా పెంచుతామని తెలిపారు. ఇప్పటికే వంద లాది మందిప్రాణాలు కాపాడిన మీరు (గంగ పుత్రులు, స్థానిక యువత) మరింత ముమ్మరంగా సేవలు అందించాలని, అందు కు ప్రభుత్వ సా యం ఉంటుందని తెలిపారు. ఇరు జిల్లాల సరిహ ద్దుల్లో వం తెనపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి సమీప పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేస్తామని.. వంతెనపై ముమ్మరంగా గస్తీ చేయించి ఆత్మహత్యల నివారణకు ప్రయత్నం చేస్తామని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడలకు ఎత్తయిన కంచె ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని.. వంతెన వద్ద లేక్ పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేస్తామని.. రాత్రి వేళల్లో కూడా ఎలాంటి ప్రమా దాలు జరగకుండా, ఆత్మహత్యల నివారణకు వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇక మీదట బాసర గోదావరి వంతెన అనగానే రక్షణకు కేరాఫ్ అడ్రస్ అన్న పేరు వినిపిం చాలేతప్ప ఆత్మహత్యలకు కాదని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.

# దక్షిణాదిలో చంద్రబాబు, పవన్‌కు మోదీ బిగ్ టాస్క్..!



అమరావతి : జమిలి దిశగా అడుగులు వేస్తున్న బీజేపీ నాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దక్షిణాది లో ఎన్డీఏ బలోపేతం పైన ప్రత్యేకంగా ప్రధాని మోదీ ఫోకస్ చేసారు. ఇందు కోసం తాజాగా ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసారు. జమిలి నాటికి దక్షిణాదిన ఎన్డీఏను బలోపేతం చేయటం లక్ష్యం గా ఈ నిర్ణయం తీసుకున్నారు. సమన్వయ కర్తగా జేపీ నడ్డా ఈ కమిటీని పర్యవేక్షిస్తారు. ఇందులో చంద్రబాబు, పవన్ కు బిగ్ టాస్క్ అప్పగించారు.


**బీజేపీ మిషన్ సౌత్ :** ఉత్తరాది రాష్టాల్లో బలంగా ఉన్న ఎన్డీఏ దక్షిణాదిన విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. జమిలి వైపు ఆలోచన చేస్తున్న ప్రధా ని మోదీ, అమిత్ షా ఇప్పుడు దక్షిణాదిలోనూ ఎన్డీఏ కు సీట్లు ఎలా పెంచుకోవాలనే అంశం పైన ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టా రు. ఇందు కోసం కేంద్ర మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేసారు. ఈ కమిటీ దక్షిణాది రాష్టాల్లో రాజకీయ సమీకరణాలు .. ప్రజల మూడ్ .. అమలు చేయా ల్సిన నిర్ణయాలు .. సంక్షేమ పథకాలతో పాటుగా రాజకీయ వ్యూహా లను సూచించనుంది. ఈ కమిటీ సమన్వయ కర్తగా బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు బాధ్యత లు అప్పగించారు.

**కమిటీ ఏర్పాటు :** ఈ కమిటీలో కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్, రామ్మోహన్ నాయుడు ను నియమించారు. ఈ ముగ్గురు మంత్రులు దక్షిణాది రాష్ట్రాల వారీగా సబ్ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కమిటీ లో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నేతలు సభ్యులుగా ఉండనున్నారు. వీరు స్థానికంగా ఉన్న అంశాలను కమిటీకి వివరించి.. బలోపేతానికి కావాల్సిన సూచనలు చేసేలా కార్యాచరణ సిద్దం చేసారు. రానున్న మూడేళ్ల కాలంలో ఎన్డీఏను దక్షిణాది రాష్టాల్లో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిర్దేశించారు.

**చంద్రబాబు - పవన్ కు టాస్క్ :** ఇప్పటికే ఈ కమిటీ ఏర్పాటు.. తమ లక్ష్యాల గురించి ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత చంద్రబాబుతో బీజేపీ ముఖ్యులు చర్చించారు. ఇక.. ఈ కమిటీకి నిరంతరం చంద్రబాబుతో టచ్ లో ఉండాలని పార్టీ నేతలు మంత్రులకు సూచించారు. చంద్రబాబు ఎన్డీఏ బలోపేతం కోసం వ్యూహాలను ఈ కమిటీకి అందించనున్నారు. అదే విధంగా జనసేనాని పవన్ దక్షిణాది రాష్టాల్లో తనకు ఉన్న ఇమేజ్ తో ఎన్డీఏ బలోపేతం కోసం తరచూ పర్యటనలు చేసేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. చంద్రబాబు వ్యూహాలు.. పవన్ ప్రచారం ద్వారా తాము చేపట్టిన మిషన్ సక్సెస్ చేసేందుకు బీజేపీ అధినాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.

# The evolution of cinema through technology

Whether through sound, colour, digital effects, or immersive technology, filmmakers have always sought to expand the boundaries of what is possibleBeneath the flickering lights of an old projector, cinema was born—a dance of shadows and light, whispering stories into the dark. From silent dreams projected on silver screens to the roaring worlds of colour and sound, cinema has always been a magician, conjuring entire universes with the stroke of a reel. As technology sprinkled its magic dust over time, the cinematic world transformed, evolving from simple moving pictures into immersive journeys that now wrap us in their digital embrace, where imagination knows no bounds.In the late 19th century, cinema was a purely visual experience. Films like Raja Harishchandra (1913), India's first feature film, relied entirely on visuals, as sound was not yet a part of cinematic storytelling. Globally, the Lumière brothers' early works, such as L'Arrivée d'un train en gare de La Ciotat (1895), left audiences mesmerised.The technology was simple—manual cameras, mechanical projectors, and natural light. But this early era laid the foundation for the visual storytelling techniques that filmmakers would continue to refine for decades to come. The advent of sound in cinema was a game-changer. Alam Ara (1931) became India's first talkie, marking the beginning of an era where dialogue and music played a crucial role in storytelling. Globally, The Jazz Singer (1927) made similar waves, showcasing the transformative power of synchronized sound. Colour, too, began to seep into cinema's world. While Kisan Kanya (1937) was India's first colour film, it wasn't until Mughal-e-Azam (1960) and Hum Dono (1961) that colour became a truly artistic element, bringing emotional depth and grandeur to the screen.The partially colourised Mughal-e-Azam in particular stunned audiences, giving the larger-than-life historical drama a visual vibrancy that was previously unimaginable.Ramesh Sippy's Sholay (1975) was a groundbreaking film, being the first Indian movie shot on a 70mm screen. Indian theatres were not initially equipped to accommodate this scale, but the format gave Sholay's action sequences a larger-than-life feel, adding to its epic narrative. The film also introduced enhanced stereophonic sound, a novelty in Indian cinema. Shan (1980) followed, introducing impressive special effects such as explosions, action choreography, and stunt sequences, drawing comparisons to Western films like James Bond, with a blend of spectacle and style that had rarely been seen in India.The onset of digital technology and CGI changed the landscape of Indian cinema in the 2000s. Films like Krrish (2006) and Ra. One (2011) ushered in a new era of superhero films and futuristic themes, using advanced CGI and motion capture. Robot (2010), featuring a humanoid robot protagonist, combined impressive VFX with engaging storytelling, marking a turning point in Indian cinema's relationship with technology. As CGI became increasingly prevalent, Hollywood and Indian cinema both embraced digital effects as a core component of storytelling.Hollywood's Jurassic Park (1993) and The Matrix (1999) showcased the immense potential of CGI. Indian films like Baahubali (2015-2017) set new standards with their breathtaking visual effects, making Indian cinema a global player in the visual effects arena. R (2022) followed suit, pushing the envelope with dynamic CGI-enhanced action scenes.Cinema is now becoming more immersive than ever. James Cameron's Avatar (2009) brought 3D to the forefront of mainstream cinema, while Indian cinema explored immersive experiences with films like Kaala (2018), which offered a 360-degree VR experience. Technologies like VR and AI are now beginning to merge with traditional filmmaking, pushing the boundaries of storytelling even further.Technological advancements have transformed both the creative and commercial aspects of cinema, allowing films to evolve into multifaceted brands. Innovations like high-definition



cameras, VFX, and animation have significantly elevated the quality of filmmaking, enabling large-scale productions such as RRR and Baahubali to create immersive experiences that attract global audiences.These technological tools have expanded the branding potential of films, positioning them as not just stories, but as global entertainment products. Furthermore, the media and entertainment sector's growth, particularly in India, reflects this shift, with theatrical revenues reaching an all-time high of INR 120 billion in 2023? The business model of cinema has expanded beyond traditional box-office revenue, thanks to digital platforms like OTT services, which offer new avenues for distribution and monetisation. These platforms provide filmmakers with the opportunity to market their films globally, turning local content into international brands. Films now capitalise on multiple revenue streams, including merchandising, digital rights, and exclusive streaming deals. Additionally, high-end multiplexes have begun focusing on premium cinematic experiences, creating "experience zones" that cater to affluent audiences and further enhance the brand identity of films?Cinema has also become a significant platform for advertising and brand collaborations. FMCG, e-commerce, and tech companies increasingly use films for product placements and promotions, contributing to the industry's revenue.Meanwhile, Indian films are reaching wider audiences across 160 countries, thanks to advancements in content production and global distribution. This expanded global reach is turning Indian cinema into a formidable international brand, with films frequently topping global streaming charts, further proving that technological advancements are integral to both the branding and business of cinema? Recently released films like Kalki 2898 AD and Stree 2 have pushed the envelope for Indian cinema by leveraging advanced CGI and innovative storytelling techniques. Kalki 2898 AD embraced futuristic narratives, with its visually rich depiction of a dystopian future made possible through cutting-edge visual effects, similar to global sci-fi films. Stree 2 blended horror, comedy, and CGI to craft a unique, immersive experience, further proving that Indian filmmakers are increasingly adept at balancing narrative depth with technological prowess, placing them on the global stage. From the early days of silent films to today's CGI-driven spectacles, cinema has continuously evolved with technological advancements.Whether through sound, colour, digital effects, or immersive technology, filmmakers have always sought to expand the boundaries of what's possible. The future of cinema technology promises exciting advancements. Virtual reality (VR) and augmented reality (AR) are set to provide even more immersive storytelling experiences, allowing audiences to interact with cinematic worlds in unprecedented ways. Artificial intelligence (AI) is also emerging in post-production, helping streamline visual effects and editing processes. Additionally, innovations in 3D and holographic projections could redefine how we experience films in theatres and at home. Advances in sound technology, like spatial audio, will make the viewing experience more immersive, ensuring cinema continues to evolve. The cinematic journey, it seems, is far from over—technology is pushing the boundaries further, transforming both the art of storytelling and the audience.

# Bangladesh's legacy of liberation

Victory Day serves as both a celebration of freedom and a reminder of the challenges ahead in safeguarding its democratic and inclusive aspirationsVictory Day holds profound significance for Bangladesh, marking its liberation and the triumph over the Pakistan Armed Forces in the Bangladesh Liberation War of 1971. Celebrated annually on December 16, the day symbolises the birth of a sovereign state and the culmination of a long struggle for self-determination, where India played the pivotal role of midwife in the creation of the newest state in South Asia. The Bangladesh Liberation War was not merely a conflict confined to its borders but a defining moment in the geopolitics of the region. The roots of this war were entrenched in the systemic neglect and exploitation of East Pakistan by the ruling elite of West Pakistan.Decades of economic disparity, cultural suppression, and political disenfranchisement laid the foundation for a movement demanding autonomy, which was catalyzed by the brutal military crackdown on March 25, 1971. Operation Searchlight unleashed a reign of terror that sought to silence the aspirations of millions but instead ignited a people's resistance. Sheikh Mujibur Rahman, the towering leader of the Awami League, became the symbol of this resistance. His leadership united the Bengali population, and his call for independence resonated with millions who yearned for freedom. As the conflict escalated, millions of refugees poured into India, creating a humanitarian crisis of unparalleled magnitude.India's intervention under the leadership of Prime Minister Indira Gandhi was both a strategic and moral decision. The Indian Armed Forces, working in coordination with the Mukti Bahini, mounted a joint operation



that decisively defeated the Pakistani forces within a mere 13 days. The surrender of the Pakistani military on December 16, 1971, in Dhaka is one of the most iconic moments in modern history. The image of General AAK Niazi signing the Instrument of Surrender in the presence of Lieutenant General Jagjit Singh Aurora remains etched in the collective memory of both nations. This marked not only the liberation of Bangladesh but also a significant blow to the two-nation theory that had led to the partition of the Indian subcontinent in 1947. The emergence of Bangladesh was hailed globally, but it also underscored the complexities of international politics. The then-US President Richard Nixon and his National Security Advisor Henry Kissinger, who had been staunch supporters of Pakistan due to Cold War dynamics, were caught off guard. Nixon's infamous remark about South Asia becoming an "international basket case" was a harsh reflection of the scepticism with which the new nation was viewed.Yet, Bangladesh defied the odds and began its journey toward self-reliance and growth. Over the past five decades, Bangla desh has transformed remarkably, earning the moniker "the garment factory of the world. "Despite initial challenges, including political instability, natural disasters, and infrastructural deficits, Bangladesh has managed to sustain an impressive growth trajectory. Today, Bangladesh stands as a significant player in South Asia, with a GDP growth rate that often outpaces its neighbours. The country's success in achieving many of the United Nations Sustainable Development Goals, particularly in areas such as gender equality, education and healthcare, is commendable.It has become a model for other developing nations, showcasing how strategic planning and a focus on human development can lead to sustained progress. Victory Day is not just a celebration of past triumphs but also a moment to reflect on the challenges and opportunities ahead.The geopolitical landscape of South Asia has evolved significantly since 1971. While the ties with India remain strong, underpinned by historical bonds and mutual interests, Bangladesh has also embraced China's Belt and Road Initiative, balancing its foreign policy to maximise economic benefits.Victory Day also underscores the importance of remembering the sacrifices that led to Bangladesh's independence. The war claimed the lives of countless freedom fighters and civilians, whose bravery and resilience paved the way for a new nation. The liberation struggle also left deep scars, including the atrocities committed by the Pakistani military, which continue to evoke strong emotions.Efforts to bring justice through war crimes tribunals and to preserve the memory of the Liberation War are vital in honouring this legacy. As Bangladesh celebrates another Victory Day, it does so as a nation that has defied expectations and charted its path to progress. The dreams of Sheikh Mujibur Rahman and the Mukti Bahini have been realised in many ways, with a vibrant democracy, a thriving economy, and a resilient population. However, recent political instability has cast a shadow over Bangladesh's progress. The fall of Sheikh Hasina's Awami League, after years of dominance, has left a power vacuum, fueling uncertainty and unrest. Political polarisation has deepened, and concerns over democratic backsliding have surfaced. The status of minorities, particularly Hindus and indigenous groups, remains precarious, with reports of rising communal tensions and targeted violence. Ensuring minority rights and fostering inclusivity will be critical for Bangladesh to maintain its social fabric and democratic principles. The anniversary of Victory Day is a reminder of the enduring spirit of a people who fought for their right to self-determination and emerged victorious against overwhelming odds. It is a celebration of freedom, a tribute to those who made the ultimate sacrifice, and a pledge to build a future worthy of their dreams. Bangladesh's story, from a war-torn newborn state to a thriving economy, stands as a beacon of hope and inspiration, not just for South Asia but for the world.

# Human Error Behind CDS Bipin Rawat's Fatal Helicopter Crash: Official Report

Former Chief of Defence Staff (CDS) General Bipin Rawat, along with 12 others, tragically lost their lives in a Mi-17 V5 helicopter crash on December 8, 2021, near Coonoor in Tamil Nadu.The incident, which also claimed the life of General Rawat's wife, Madhulika Rawat, has now been officially attributed to "Human Error (Aircrew)" by the Standing Committee on Defence.In a report tabled in the Lok Sabha, the committee clarified that the crash occurred due to aircrew errors during the flight. The report forms part of the findings from the Thirteenth Defence Period Plan (2017-2022), during which a total of 34 Indian Air Force (IAF) accidents were recorded, nine of which occurred in the financial year 2021-22.The preliminary investigation revealed that the crash was triggered by the helicopter's unintended entry into clouds caused by sudden weather changes in the valley. This led to spatial disorientation of the pilot, resulting in a Controlled Flight Into Terrain (CFIT) scenario.What Happened on December 8, 2021? The Mi-17 V5 helicopter was en route from the Sulur Air Force Base in Tamil Nadu's Coimbatore to the Defence Services Staff College in Wellington. Tragically, the aircraft crashed into the hills just minutes before its scheduled landing. The crash claimed the lives of all onboard, including: General Bipin Rawat His wife, Madhulika Rawat 11 armed forces personnel Group Captain Varun Singh, the lone survivor initially, succumbed to his injuries a week later at a military hospital in Bengaluru. Key Findings of the Investigation The investigation team, after analyzing the Flight Data Recorder (FDR) and Cockpit Voice Recorder (CVR), concluded the following: The crash occurred due to an unexpected weather change that led the helicopter into clouds. The pilot experienced spatial disorientation, resulting in CFIT. Witness testimonies and additional evidence corroborated these findings. Advertisement Impact and Safety Measures The report has raised concerns over pilot training and operational protocols. It underscores the critical need for enhanced safety measures, particularly in adverse weather conditions, to prevent future tragedies. General Bipin Rawat's untimely demise left an indelible mark on the nation, with tributes

## Constructing Ram Mandir In Ayodhya Doesn't Make You Hindu Leader: RSS Chief Mohan Bhagwat



RSS chief Mohan Bhagwat has expressed concern over resurgence of several temple-mosque disputes and said certain individuals, after the construction of Ayodhya Ram temple, seem to believe they can become "leaders of Hindus" by raking up such issues.Delivering a lecture on 'India – The Vishwaguru', at Sahjeevan Vyakhyanmala (lecture series) here on Thursday, Bhagwat advocated for an inclusive society and said the world needs to be shown that the country can live together in harmony.Highlighting the plurality of Indian society, the chief of Rashtriya Swayamsevak Sangh (RSS) said Christmas is celebrated in Ramakrishna Mission, adding "only we can do this because we are Hindus".“We have been living in harmony for a long time. If we want to provide this harmony to the world, we need to create a model of it. After the construction of the Ram Mandir, some people think they can become leaders of Hindus by raking up similar issues in new places. This is not acceptable," he said. The Ram temple was constructed since it was a matter of faith for all Hindus, Bhagwat said.“Every day a new matter (dispute) is being raked up. How can this be allowed? This cannot continue. India needs to show that we can live together," he said without mentioning any particular site.Several demands for surveys of mosques to unearth temples have found their way to courts in the recent past, though Bhagwat did not mention any by name in his lecture.Some groups that came from outside brought with them staunchness and they want their old rule to return, he said.“But now the country runs as per the Constitution. In this setup, people choose their representatives, who run the government. The days of hegemony are gone," he asserted.He said the rule of Mughal emperor Aurangzeb was characterised by such staunchness, though his descendant Bahadur Shah Zafar in 1857 banned cow slaughter.“It was decided that Ram Mandir in Ayodhya should be given to Hindus but the British sensed it and created a rift between the two communities. Since then, this sense of 'algavwad' (separatism) came into being. As a result, Pakistan came into existence," he said.Bhagwat asked why the "language of dominance" was being used if everybody identifies themselves as Indians."Who is a minority and who is a majority? Everyone is equal here. The tradition of this nation is all can follow their own forms of worship. The only requirement is to live in harmony and abide by rules and laws," the RSS chief asserted.

## FIR Registered Against Rahul Gandhi Over Parliament Scuffle



Delhi Police registered an FIR against Rahul Gandhi, the Leader of the Opposition in the Lok Sabha, following a scuffle at Parliament in which two Bharatiya Janata Party (BJP) Members of Parliament (MPs) were injured.The altercation is said to have occurred during a parliamentary session, resulting in the physical injuries of BJP MPs.The FIR was filed at the Parliament Street Police Station under several sections of the Indian Penal Code (IPC). These include Section 117 (voluntary causing grievous hurt), Section 125 (endangering life or personal safety of others), Section 131 (use of criminal force), Section 351 (criminal intimidation), and Section 3(5) (common intention) of the BNS.The scuffle has intensified tensions between the Congress and BJP, with the incident fueling political debates. Both parties are expected to react, and the matter is likely to remain a key talking point in the ongoing parliamentary session. While the Congress party has not yet commented publicly, the legal consequences for Gandhi remain uncertain as the investigation unfolds.As of now, Rahul Gandhi and the Congress have not issued an official statement on the scuffle. The ongoing investigation will shed light on the circumstances surrounding the incident and whether Gandhi will face any legal repercussions. The situation is expected to develop further, with both sides closely monitoring the case.A heated political clash erupted in Parliament when Rahul Gandhi, the Leader of Opposition, accused BJP MPs of barring opposition members from entering the complex, which he described as disrespectful to Dr. BR Ambedkar's legacy. Gandhi demanded the resignation of Union Home Minister Amit Shah, alleging that the BJP was dismissive of opposition calls for accountability.In response, Union Minister Shivraj Singh Chouhan criticized Gandhi and Congress President Mallikarjun Kharge for not apologizing over their alleged misconduct. Chouhan accused Gandhi of provoking physical confrontations by ignoring security advisories and claimed that his actions led to the injury of BJP MP Pratap Sarangi, who was admitted to intensive care.Two BJP MPs, Pratap Sarangi and Mukesh Rajput, were injured during the altercation and were rushed to a Delhi hospital. Dr. Ajay Shukla, the Medical Superintendent at the hospital, confirmed their condition as stable. Additionally, Nagaland MP Phangnon Konyak accused Gandhi of threatening and pushing her during the protests, describing his actions as inappropriate for a Leader of the Opposition.This clash has stirred a political storm, with accusations flying between both sides. The incident reflects the growing divisions within Indian politics and raises questions about the conduct of elected representatives and respect for parliamentary traditions.

## Former Haryana Chief Minister, INLD Chief Om Prakash Chautala Dies At 89



Om Prakash Chautala, the leader of the Indian National Lok Dal (INLD) and former Chief Minister of Haryana, passed away in Gurugram on Friday, December 20, at the age of 89. According to a party spokesperson, Chautala died from a cardiac arrest.Chautala was last seen in public during the Haryana Assembly election on October 5, 2024, when he visited a polling booth in Chautala village, Sirsa.The son of former Deputy Prime Minister of India, Chaudhary Devi Lal, Chautala served as the seventh Chief Minister of Haryana.In 2022, Chautala was sentenced to four years in prison in a 16-year-old disproportionate assets case by a Central Bureau of Investigation (CBI) court. At the age of 87, he became the oldest inmate at Delhi's Tihar Jail, though he was released in 2020.Chautala's wife, Sneh Lata, passed away in August 2019. He is survived by three daughters and two sons, including Abhay Singh Chautala and Ajay Singh Chautala.Abhay Singh Chautala is a Member of the Legislative Assembly (MLA) for the Ellenabad constituency and served as the Leader of the Opposition in the Haryana Legislative Assembly from October 2014 to March 2019.Chautala's grandson, Dushyant Chautala, is the leader of the Jannayak Janata Party (JJP) and has served as the Deputy Chief Minister of Haryana. He is also a former Member of Parliament from the Hisar constituency.Born in a small village near Sirsa, Haryana, Chautala followed in the footsteps of his father, Chaudhary Devi Lal, who played a key role in the creation of Haryana in 1966 and served as both the state's Chief Minister and India's Deputy Prime Minister. In 1996, Chautala founded the INLD party. He entered politics in 1970, being elected to Haryana's Legislative Assembly as a member of the Janata Dal (People's Party).Chautala's early political career was marked by controversies, including a 1978 incident when he was detained at Delhi airport for bringing a large number of wristwatches into the country. This led to a rift with his father, although he later worked to restore his political image. He led the "Nyaya Yudh" campaign to support his father's successful bid in the 1987 elections and organised protests against corruption in the 1990s. However, he was also accused of involvement in the killing of a political rival in 1990.Chautala was elected to the Rajya Sabha in 1987 and served until 1990. In December 1989, he became Chief Minister of Haryana, replacing his father, who had been appointed Deputy Prime Minister of India. However, Chautala was unable to secure a seat in the state assembly within the required six months and was forced to step down in May 1990. He won a by-election and briefly served as Chief Minister again in 1990-91.After the Congress Party won the 1991 Haryana elections, Chautala returned to the assembly through a by-election in 1993. In 1995, he resigned in protest against a water-sharing deal with neighbouring states. Chautala secured a seat in the 1996 elections and became the Leader of the Opposition. The INLD was formed in 1998, and in 1999, after the Haryana Vikas Party lost its majority, Chautala became Chief Minister for a fourth term.Chautala served as Chief Minister from December 1989 to May 1990, from July 1990 to July 1990, from March 1991 to April 1991, and finally from July 1999 to March 2005.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM




Dolby ATMOS




## ఎవరు సామీ నువ్వు.. 4 బంతుల్లో 3 వికెట్లు.. కట్ చేస్తే..




బిగ్ బాష్ లీగ్ ఐదో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 23 ఏళ్ల బౌలర్ విధ్వంసం సృష్టించాడు. హొబర్ట్ హరికేన్స్ బ్యాటింగ్ యూనిట్‌ను పూర్తిగా ధ్వంసం చేసిన ఫెర్గస్ ఓ నీల్ గురించి ఇక్కడ మాట్లాడు తున్నాం. హొబర్ట్‌పై ఓ'నీల్ 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. నాలుగు బంతుల వ్యవధిలో ఓ నీల్ ఈ మూడు వికెట్లు తీయడం పెద్ద విషయం. ఓ'నీల్ బౌలింగ్ కారణంగా హొబర్ట్ హరికేన్స్ జట్టు 74 పరుగులకే కుప్పకూలింది. ప్రతిస్పందనగా, మెల్బోర్న్ ఏకపక్ష పద్ధతిలో చాలా సులభంగా మ్యాచ్‌ను గెలుచుకుంది. దీంతో మెల్ బోర్న్ కేవలం 9 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది.

**ఓ'నీల్ విధ్వంసం..**

ఈ కుడిచేతి ఫాస్ట్ బౌలర్ మెల్బోర్న్ కోసం బౌలింగ్ చేయడం ప్రారంభి ంచాడు. ఓ'నీల్ ఆరంభ విజయాన్ని సాధించలేకపోయాడు. కానీ, 5వ ఓవర్‌లో ఈ ఆటగాడు హొబర్ట్ మిడిల్ ఆర్డర్‌ను పూర్తిగా నాశనం చేశాడు. ఓ'నీల్ మొదట నిఖిర్ చౌదరిని అవుట్ చేశాడు. ఆ తర్వాత టిమ్ డేవిడ్ వికెట్ తీశాడు. డేవిడ్ ఖాతా కూడా తెరవలేకపోయాడు. ఆ తర్వాతి బంతికే ఓ'నీల్ క్రిస్ జోర్డాన్ వికెట్ తీశాడు. ఓ నీల్‌తో పాటు కెప్టెన్ విల్ సదర్లాండ్ కూడా బౌలింగ్‌లో విధ్వంసం సృష్టించాడు. ఈ మీడియం పేసర్ 14 పరుగులకే 3 వికెట్లు తీశాడు. టామ్ రోజర్స్ కూడా అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు.%ఓ వైపు మెల్ బోర్న్ ఫాస్ట్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేస్తుంటే మరోవైపు హొబర్ట్ బౌలర్లు మాత్రం ప్రత్యేకంగా ఏమీ చూపించలేకపోయారు. స్టాన్‌లేక్ కేవలం 5 పరుగుల వద్ద జాక్ ఫ్రేజర్ మగార్క్‌ను అవుట్ చేశాడు. జోష్ బ్రౌన్ కూడా 13 పరుగులు చేశాడు. కానీ, వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్ అజేయ ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు విజయాన్ని అందించాడు. మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌కు ఈ సీజన్‌లో ఇదే తొలి విజయం. మరోవైపు, హొబర్ట్ జట్టు తన మొదటి మ్యాచ్‌ను ఓటమితో ప్రారంభించింది.

## ఇకపై భారత్-పాక్ పోరుకు నో ఛాన్స్.. కారణం ఆ నిర్ణయమేనా?

భారత్ , పాకిస్థాన్ మధ్య ఏదైనా ప్రపంచకప్ ఫైనల్. క్రికెట్‌లో ఇంతకంటే పెద్ద మ్యాచ్ ఉండదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ ఫైనల్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద వేదిక అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహిస్తే.. అంతకంటే ఇంకేం కావాలి. గతేడాది వన్డే ప్రపంచకప్‌లో ఇరు జట్లు ఇదే గడ్డపై తలపడి అలాంటి వాతావరణం సృష్టించిన తీరు ఎవరూ మరిచిపోలేరు. కానీ, భారత్ %-% పాకిస్తాన్ ఫైనల్, అది కూడా నరేంద్ర మోడీ స్టేడియంలో, బహుశా ఇప్పుడు కేవలం కలగానే మిగిలిపోతుంది. కారణం ఐసీసీ ప్రకటన. ఇది తదుపరి కొంతకాలం వరకు దాదాపు అసాధ్యంగా మారనుంది.

హైబ్రిడ్ మోడల్‌పై ఏకాభిప్రాయం..

భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య సత్సంబంధాలు లేకపోవడంతో.. చాలా కాలంగా క్రికెట్‌పైనా ఈ ప్రభావం పడుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025పై పడింది. ఈ విషయమై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య కొన్ని వారాలుగా వాగ్వాదం సాగినా ఇప్పుడు అది ఓ కొలిక్కి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో మాత్రమే నిర్వహించాలని భారత బోర్డు డిమాండ్ చేసింది.

ఈ టోర్నీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లదని, తటస్థ వేదికపైనే మ్యాచ్‌లు ఆడుతుందని స్పష్టం చేసింది. డిసెంబర్ 19 గురువారం, ఐసీసీ అధికారిక ప్రకటన చేయడం ద్వారా ఈ విషయాన్ని నిలిపివేసింది. అయితే, దీనితో పాటు పాకిస్థాన్ జట్టు కూడా ఇప్పుడు భారత్‌కు రాకూడదని కూడా నిర్ణయించారు. బీసీసీఐ నిరాకరించిన తరువాత పీసీబీ కూడా భారతదేశంలో ఐసీసీ టోర్నమెంట్‌లకు తమ జట్టును పంపకూడదని షరతు పెట్టింది. ఇటువంటి పరిస్థితిలో, రెండు దేశాల్లో జరిగే ఐసీసీ టోర్నమెంట్‌ల కోసం భారతదేశం వర్సెస్ పాకిస్తాన్ తమ తమ మ్యాచ్‌లను తటస్థ వేదికలలో ఆడేందుకు హైబ్రిడ్ మోడల్‌పై మాత్రమే ఒప్పందం జరిగింది.

భారత్, పాకిస్థాన్‌లు ఫైనల్‌కు చేరితే ఏమవుతుంది?

ఈ విధానం ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి అమలు చేయనున్నారు. 2028లో పాకిస్తాన్ మహిళల టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకునే వరకు కొనసాగుతుంది. ఇంతలో, టీ20 ప్రపంచ కప్ 2026 లో భారతదేశంలో నిర్వహించనున్నారు. ఇప్పుడు కొత్త ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్ జట్టు తన మ్యాచ్‌ను వేరే వేదికలో ఆడుతుంది. ఇప్పుడు భారత్‌తో పాటు శ్రీలంక కూడా ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తోంది. కాబట్టి, పాకిస్థాన్ జట్టు శ్రీలంకలో మ్యాచ్‌లు ఆడడం పెద్ద కష్టమేమీ కాదు. అలాగే, భారత్, పాకిస్థాన్ జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచే అవకాశం ఉందని, అందుకు టీమిండియా శ్రీలంక వెళ్లే సమస్యే లేదని పేర్కొంది.కానీ, నాకౌట్ మ్యాచ్‌ల గురించిన అతిపెద్ద ప్రశ్నగా మారింది. ఇందులో ఫైనల్ కూడా ఉంటుంది. రెండు జట్లు తటస్థ వేదికల్లో గ్రూప్ దశ మ్యాచ్‌లను మాత్రమే ఆడతాయా లేదా నాకౌట్ మ్యాచ్‌లు కూడా అందులో చేర్చబడతాయా అని ఐసీసీ తన ప్రకటనలో ఎక్కడా ప్రకటించలేదు. ఇప్పుడు భారత్, శ్రీలంకల్లో ప్రపంచకప్ నిర్వహిస్తున్నారంటే సాధారణ పరిస్థితుల్లో ఫైనల్ మ్యాచ్ కేవలం నరేంద్ర మోదీ స్టేడియంలోనే జరిగేదని ఊహించడం కష్టమేమీ కాదు. అయితే, తాజా ఒప్పందం భారత్-పాకిస్థాన్‌ల మధ్య సెమీ-ఫైనల్ లేదా ఫైనల్ మ్యాచ్ జరిగితే, ప్రపంచంలోని అతిపెద్ద క్రికెట్ స్టేడియం ఈ చారిత్రాత్మక మ్యాచ్‌ను కోల్పోతుంది.

సమస్యలు పరిష్కారమవుతాయా లేక పరిస్థితి ఇలాగే ఉంటుందా?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని పరిశీలిస్తే, భారత్ మ్యాచ్‌లతో పాటు, నాకౌట్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ తటస్థ వేదికలపై జరగడం ఖాయం. ఒకవేళ టీం ఇండియా ఫైనల్‌కు చేరకుంటే.. టైటిల్ మ్యాచ్ పాకిస్థాన్‌లోనే జరుగుతుందని అంతా భావించారు. అప్పుడు భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు కూడా ఇదే విధానం వర్తిస్తుందా? లేదా అనేది తెలియాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, రాబోయే ఏడాదిన్నర కాలం చాలా ముఖ్యమైనది. భవిష్యత్తులో ఏదైనా మార్పు ఉంటుందా లేదా అదే ఛాంపియన్స్ ట్రోఫీ ఫార్ములా టీ20 ప్రపంచకప్‌లో కూడా

# మూవీ రివ్యూ : బచ్చల మల్లి




**నటీనటులు: అల్లరి నరేష్-అమృత అయ్యర్-రావు రమేష్-రోహిణి-హరిప్రియ-జయరాం-హర్ష చెముడు-ప్రసాద్ బెహరా-ప్రవీణ్-అచ్యుత్ కుమార్-అంకిత్ కొయ్య తదితరులు**

**సంగీతం: విశాల్ చంద్రశేఖర్**

**ఛాయాగ్రహణం: రిచర్డ్ ఎం.నాథన్**

**స్క్రీన్ ప్లే: విప్పర్తి మధు**

**నిర్మాతలు: రాజేష్ దండ-బాలాజి గుట్ట**

**కథ-మాటలు-దర్శకత్వం: సుబ్బు మంగాదేవి**

**ఒకప్పుడు కామెడీ పాత్రలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన అల్లరి నరేష్.. కొన్నేళ్ల నుంచి ఎక్కువగా సీరియస్ పాత్రలే చేస్తున్నాడు. 'నాంది'లో ఇంటెన్స్ పాత్రతో ఆకట్టుకున్న అతను.. ఇప్పుడు 'బచ్చల మల్లి' అనే మరో సీరియస్ క్యారెక్టర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. 'సోలో బ్రతుకే సో బెటర్' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన సుబ్బు మంగాదేవి ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:**గోదావరి ప్రాంతంలోని తుని మండలంలో సురవరం అనే ఊరిలో బచ్చలమల్లి (అల్లరి నరేష్) అనే కుర్రాడుంటాడు. అతను చిన్నప్పుడు తెలివైన విద్యార్థి. పదో తరగతిలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలుస్తాడు. అతడికి తండ్రంటే చాలా ఇష్టం. తండ్రికీ అతనంటే ప్రాణం. ఐతే తనెంతో ప్రేమించే తండ్రి చేసిన ఒక తప్పుతో అతణ్ని అసహ్యించుకుంటాడు. తండ్రి మీద ద్వేషం పెంచుకుని.. చదువు మీద ధ్యాస తగ్గిస్తాడు మల్లి. ఈ క్రమంలోనే చెడు వ్యసనాలకు కూడా బానిస అయిపోతాడు. తండ్రి ఎంత సర్దిచెప్పాలని చూసినా అతడిలో మార్పు రాదు. రోజు రోజుకూ మూర్ఖంగా తయారవుతున్న మల్లిలో కావేరి (అమృత అయ్యర్) పరిచయంతో మార్పు వస్తుంది. అతను వ్యసనాలు వదిలేసి ప్రయోజకుడయ్యే ప్రయత్నం చేస్తాడు. కానీ కావేరితో పెళ్లి దగ్గర సమస్య తలెత్తి మళ్లీ మల్లిలోని మూరు?డు బయటికి వస్తాడు. ఈ క్రమంలో తన జీవితం ఎలాంటి మలుపు తిరిగింది.. ఇంతకీ కావేరిని అతను పెళ్లి చేసుకున్నాడా లేదా.. తండ్రితో అతడి గొడవ ఎక్కడిదాకా వెళ్లింది.. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం తెర మీదే చూసి తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:**ఇప్పుడు హీరో అంటే రాముడు మంచి బాలుడు అంటే ఎంతమాత్రం కాదు. ఎంతగా నెగెటివ్ షేడ్స్ ఉంటే అది జనాలకు అంత ఎక్కేస్తోంది. పుష్ప-2 రూపంలో తాజా ఉదాహరణ కళ్ల ముందు కనిపిస్తోంది. ఐతే హీరోలో ఎంత నెగెటివ్ టచ్ ఉన్నా సరే.. అందులో ఎక్కడో హ్యూమన్ యాంగిల్ కనిపించాలి. అతను ఎంత యాటిట్యూడ్ చూపించినా.. ఎంత మూర?ంగా ప్రవర్తించినా.. అందులో ఒక హీరోయిజం కనిపించాలి. అది ఎలివేషన్ కు ఉపయోగపడాలి. అప్పుడే ప్రేక్షకులు ఎంటర్టైన్ అవుతారు. అలా కాని పక్షంలో ప్రేక్షకులకు అసహనమే కలుగుతుంది.

'బచ్చలమల్లి'తో ఉన్న ప్రాబ్లం ఇదే. పట్టువిడుపులు లేకపోతే.. మరీ మూర్ఖత్వానికి పోతే.. జరిగే నష్టం పూడ్చలేనిది.. చివరికి మిగిలేది ఏమీ లేదు.. అనే సందేశం ఇవ్వదలుచుకున్నాడు 'బచ్చల మల్లి' ద్వారా దర్శకుడు సుబ్బు మంగాదేవి. అతడి ఆలోచన బాగుంది. అలాగే పరమ మూరు?డైన పాత్రలో అల్లరి నరేష్ పెర్ఫామెన్స్ కూడా అదిరిపోయింది. కానీ కథగా బాగానే అనిపించినా.. ఎగ్జిక్యూషన్లో పట్టు లేకపపోవడం.. పైన చెప్పుకున్నట్లు హీరో పాత్ర అసహనం కలిగించడమే తప్ప.. వినోదాన్ని పంచకపోవడం.. అవసరం లేని సన్నివేశాలతో సాగతీతగా అనిపించడం 'బచ్చల మల్లి'కి మైనస్ అయ్యాయి. కొన్ని స్టాండౌట్ ఎపిసోడ్లు.. మంచి పెర్ఫామెన్సులు ఎంగేజ్ చేసినా.. పూర్తి స్థాయిలో మాత్రం మెప్పించలేకపోయింది 'బచ్చల మల్లి'.


బచ్చల మల్లి నిజ జీవిత గాథే కావడం విశేషం. ఆ పేరుతో ఓ మనిషి నిజంగానే ఉన్నాడు. అతడి కథకే కొన్ని కల్పితాలు జోడించి.. సినిమాగా మలిచాడు సుబ్బు మంగాదేవి. తన జీవితంలో జరిగిన కొన్ని ముఖ్య ఘటనలను ప్రభావవంతంగా తెరపై చూపించడంలో సుబ్బు విజయవంతం అయ్యాడు. ఆ ఘటనల్ని బట్టి చూస్తే.. సినిమా తీయడానికి అవసరమైన సరకు తన కథలో ఉన్నట్లే అనిపిస్తుంది. ఐతే నిజ జీవితాన్ని ఉన్నదున్నట్లు చూపిస్తే ప్రేక్షకులు ఎంటర్టైన్ కావడం కష్టం. ఎందుకంటే వాస్తవ కథల్లో కొన్ని సంఘటనల వరకు ప్రత్యేకంగా అనిపించొచ్చు కానీ.. సినిమాకు అవసరమైన డ్రామా అందులో ఉండకపోవచ్చు. అలాంటపుడు వాస్తవ కథకు 'సినిమా' టచ్ ఇవ్వడంలోనే రచయితలు.. దర్శకుల నేర్పు ఉంటుంది. ఐతే ఈ పనిని సంతృప్తికర స్థాయిలో చేయలేకపోయింది సుబ్బు అండ్ టీం. హీరో అంత మూరు?డిగా తయారవడానికి దారి తీసే పరిస్థితులను.. అలాగే తన మూర?త్వంతో జరిగిన విషాద ఘటనలకు సంబంధించిన ఎపిసోడ్లను మాత్రం సుబ్బు చాలా బాగా తీశాడు. అవి హార్డ్ హిట్టింగ్ గా అనిపిస్తాయి. ప్రేక్షకులను కదిలిస్తాయి. కానీ ఈ ఘటనల మధ్య ఆసక్తికర సన్నివేశాలతో సినిమాను ఎంగేజింగ్ గా నడిపించడంలో మాత్రం దర్శకుడు విఫలమయ్యాడు. అక్కడే 'బచ్చల మల్లి' పట్టు కోల్పోయింది.

'బచ్చలమల్లి'లో తండ్రీ కొడుకుల మధ్య బంధాన్ని.. వారి మధ్య వైరాన్ని తక్కువ సన్నివేశాల్లోనే బలంగా చూపించాడు దర్శకుడు. దీనికి సంబంధించిన ఆరంభ సన్నివేశాలు సినిమా మీద మంచి అంచనాలు రేకెత్తిస్తాయి. కానీ ఆ తర్వాత మాత్రం సాధారణ సన్నివేశాలతో మామూలుగా సాగిపోతుంది చిత్రం. హీరో ప్రేమకథ కానీ.. కుటుంబ సన్నివేశాలు కానీ ఏమంత ఆసక్తి రేకెత్తించవు. ఎప్పుడూ తాగుతూ.. మూర?ంగా ప్రవర్తిస్తూ.. బాధ్యత లేకుండా తిరిగే హీరోను మంచి కుటుంబంలో పెరుగుతూ చక్కగా చదువుకుంటున్న అందమైన అమ్మాయి అయిన హీరోయిన్ ప్రేమించడానికి బలమైన కారణం కనిపించదు. ఐతే హీరోను హీరోయిన్ పరీక్షించే ఒక్క సన్నివేశం మాత్రం ప్రత్యేకంగా అనిపిస్తుంది. అది ప్రేక్షకులను సర్ప్రైజ్ చేస్తుంది. హీరో తన తండ్రితో మరీ కర్కశంగా ప్రవర్తించే ఓ ఎపిసోడ్ కూడా బాగానే ఎంగేజ్ చేస్తుంది.ప్రథమార్ధం వరకు ఓ మోస్తరుగా అనిపించే 'బచ్చలమల్లి' రెండో అర్ధంలో కథ పరంగా అసలు కదలికే లేక భారంగా తయారవుతుంది. హీరో-విలన్ మధ్య వైరం ఏమాత్రం ఆసక్తి రేకెత్తించదు. అందులో బలమైన కాన్ఫ్లిక్ట్ ఏమీ కనిపించదు. విలన్ పాత్ర నామమాత్రంగా అనిపిస్తుంది. హీరోయిన్ని దూరం చేసుకోవడంలో హీరో చూపించే మూర?త్వం మరీ అసహజంగా అనిపిస్తుంది. ద్వితీయార్ధంలో చాలాసేపు ఈ అసహనమే కొనసాగుతుంది. దారీ తెన్నూ లేకుండా సాగే కథ విసుగెత్తిస్తుంది. అనవసర సన్నివేశాలతో రాను రాను 'బచ్చల మల్లి' గ్రాఫ్ పడిపోతూ వెళ్తుంది. ఐతే ప్రి క్లైమాక్స్ నుంచి పుంజుకునే సినిమా.. మంచి ముగింపుతో పర్వాలేదనిపిస్తుంది. కానీ అంతకుముందు జరిగిన నష్టాన్ని భర్తీ చేసే స్థాయిలో మాత్రం పతాక సన్నివేశాలు లేవు. 'బచ్చల మల్లి' రెండు మూడు బలమైన ఎపిసోడ్లు.. అల్లరి నరేష్ పెర్ఫామెన్స్ మీద ఎక్కువ ఆధారపడ్డ సినిమా. కానీ రెండున్నర గంటల్లో ఆ కొన్ని ఎపిసోడ్లు.. హీరోట పెర్ఫామెన్స్ మాత్రమే సినిమాను సేవ్ చేస్తాయా అన్నది ప్రశ్న.

**నటీనటులు**: కామెడీ పాత్రలు చేస్తున్నపుడు తెలియలేదు కానీ.. అల్లరి నరేష్ ఎంత మంచి నటుడో అతను సీరియస్ పాత్రలు చేస్తున్నపుడే బాగా తెలుస్తోంది. బచ్చల మల్లి పాత్రలో అతను జీవించేశాడు. ఒక దశ దాటాక నరేష్ కాకుండా చూసేవాళ్లకు మల్లినే కనిపిస్తాడు. తనను పట్టుకుని కొట్టాలనిపించే ఫీలింగ్ తీసుకువస్తాడంటే అతను ఆ పాత్రలో ఎంతగా ఒదిగిపోయాడో అర్థం చేసుకోవచ్చు. పతాక సన్నివేశాల్లో తన నటన మరింత బాగుంది. నరేష్ తర్వాత ఎక్కువ మెప్పించేది రావు రమేష్. చాలా తక్కువ సన్నివేశాల్లోనే ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నాడు. హీరో హీరోయిన్ని అడగడానికి తన ఇంటికి వచ్చిన సీన్లో.. అలాగే క్లైమాక్సులో రావు రమేష్ భలేగా చేశాడు. హీరోయిన్ అమృత అయ్యర్ ఓకే. ఆమె పాత్రకు తగ్గట్లుగా నటించి మెప్పించింది. రోహిణి తల్లి పాత్రలో మరోసారి అద్భుతంగా నటించింది. తల్లి పాత్రల్లో ఇంత సహజంగా ఒదిగిపోయే నటి ఈ రోజుల్లో ఇంకొకరు కనిపించరు. తండ్రి పాత్రలో బలగం నటుడు జయరాం కూడా బాగా చేశాడు. హరిప్రియ.. ప్రవీణ్.. హర్ష చెముడు.. వీళ్లంతా సహాయ పాత్రల్లో చక్కగా నటించారు. విలన్ పాత్రలో కన్నడ నటుడు అచ్యుత్ కుమార్ కూడా ఓకే.

**సాంకేతిక వర్గం:** విశాల్ చంద్రశేఖర్ సంగీతం ఓకే. పాటల్లో చార్ట్ బస్టర్ అనిపించే సాంగ్ ఏదీ లేకపోవడం మైనస్సే కానీ.. తీసిపడేసేలా మాత్రం లేవు. తెర మీద అలా అలా సాగిపోతాయి. నేపథ్య సంగీతం బాగుంది. రిచర్డ్ ఎం.నాథన్ ఛాయాగ్రహణం నీట్ గా సాగింది. నిర్మాణ విలువలు సినిమాకు తగ్గట్లు బాగానే కుదిరాయి. కథకుడు-దర్శకుడు సుబ్బు మంగాదేవి 'బచ్చలమల్లి' కథను సిన్సియర్ గా చెప్పే ప్రయత్నం చేశాడు. ఐతే అతను కొన్ని ఎపిసోడ్లను నమ్ముకుని సినిమాను నడిపించేశాడు కానీ.. వాటిని మినహాయిస్తే చాలా వరకు కథ ఫ్లాట్ గా సాగిపోయింది. ఆరంభ.. చివరి ఎపిసోడ్ల మధ్య కథనం ఇంకా ఆసక్తికరంగా ఉండేలా చూసుకోవాల్సింది. స్క్రీన్ ప్లే ఎగుడుదిగుడుగా సాగి ఇబ్బంది పెట్టింది. ఎమోషనల్ సీన్లను మాత్రం సుబ్బు బాగా డీల్ చేశాడు. డైలాగులు కూడా బాగున్నాయి.

## 'భూత్ బంగ్లా' లో టబు.. అసలేం జరుగుతోంది?



జాతీయ ఉత్తమ నటి టబు ఇటీవలే 'క్రూ' సినిమాలో కరీనా, కృతి సనోన్ తో పోటీపడి మరీ నటించింది. ఈ సినిమా తర్వాతా పలు క్రేజీ చిత్రాలకు టబు సంతకాలు చేసిందని సమాచారం. ఇదే వరుసలో ప్రియదర్శన్ - అక్షయ్ కుమార్ క్రేజీ కాంబినేషన్‌తో కలిసి 'భూత్ బంగ్లా' అనే చిత్రానికి సంతకం చేసిందని సమాచారం. ఇది హారర్ కామెడీ ఫ్రాంచైజీ. ఇందులో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సినిమా చేయాలని ప్రియదర్శన్ బృందం ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. ఇక ఈ ఫ్రాంచైజీతో ఏక్తా కపూర్ లాంటి బోల్డ్ మహిళా నిర్మాత చేరడం మరింత ఆసక్తిని పెంచుతోంది.అక్షయ్ - ప్రియదర్శన్ 13 సంవత్సరాల తర్వాత ఒక హార్రర్ కామెడీ కోసం తిరిగి కలుస్తుండడం కూడా ఆసక్తిని కలిగిస్తోంది. ఈ కామెడీ చిత్రంలో పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, అస్రానీ తదితరులు నటిస్తున్నారు. అక్షయ్ కుమార్ సరసన యువకథానాయిక వామికా గబ్బి నటించనుంది.2000లో హేరా ఫేరిలో చివరిగా కలిసి నటించిన తర్వాత టబు- అక్షయ్ కుమార్ ఇంత కాలానికి తిరిగి కలుస్తుండటం అభిమానుల్లోను ఉత్సాహం పెంచుతోంది. హారర్ కామెడీ స్క్రిప్టులో తన పాత్ర బాగా నచ్చడంతో టబు ఈ చిత్రానికి ఓకే చెప్పారట. ప్రియదర్శన్ సృష్టించబోయే క్రేజీ ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి టబు చాలా ఉత్సాహంగా వేచి చూస్తోందని సమాచారం. భూత్ బంగ్లా కాస్టింగ్ రోజురోజుకు పెద్దదవుతుంటే అది మరింత ఉత్కంఠను పెంచుతోంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఏప్రిల్ 2025 నాటికి పూర్తి చేసి 2026 ఏప్రిల్ లో సినిమాని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు ఈ చిత్రం జానర్ కారణంగా భారీగా విజువల్ ఎఫెక్ట్ష్ అవసరమని కూడా మేకర్స్ చెబుతున్నారు. హారర్ కామెడీ జానర్‌లో కొత్త సినిమాటిక్ అనుభూతిని సృష్టించడానికి ప్రియదర్శన్ తనవంతు ప్రయత్నిస్తున్నారు. ఏక్తా కపూర్, అక్షయ్ కుమార్ , ప్రియదర్శన్ భూత్ బంగ్లాను ఒక విభిన్నమైన హార్రర్ కామెడీ ఫ్రాంచైజీగా మార్చే ప్రణాళికలపై సీరియస్ గా చర్చిస్తున్నారని కూడా పింక్ విల్లా తన కథనంలో పేర్కొంది.భూత్ బంగ్లా ఫ్రాంచైజీని మునుముందు అక్షయ్ కుమార్‌తో మాత్రమే ముందుకు తీసుకెళతారని తెలుస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM